

2లో...

# రాచకొండ ఉర్సును అభివృద్ధి పరుస్తా

: ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, డిసెంబర్ 2022 16 పేజీలు





2 లో..

**శాలిగౌరారం, ప్రభాతవార్త :** దళితబంధు కోసం నియోజకవర్గంలో పైరవీలు జోరందుకున్నాయి. లబ్దిదారుల ఎంపికపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయకున్నా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో యూనిట్లు దక్కించుకునేందుకు లబ్దిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎన్నికలకు ఏడాది గడువు మాత్రమే ఉండడంతో ఈసారి ఎలాగైనా దళిత బంధు దక్కించుకోవాలనుకుంటున్న వారి సంఖ్య భారీగా పెరిగింది. వాస్తవానికి అర్హతల ఆధారంగా లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. కానీ నియోజకవర్గ ఎమ్మెల్యే సిఫారసు చేసిన వారికే పథకాన్ని వర్తింపజేస్తున్నారు. దీంతో కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కానీ అర్హతలున్నా అధికారులు మొదటి విడతలో ఎమ్మెల్యేల ద్వారా ఎంపికలు చేపట్టగా ఈసారి ప్రత్యేక కమిటీలు వేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

## దళిత బంధు కోసం..

# పైరవీలు!

నియోజకవర్గానికి 500 యూనిట్లు

రెండవ విడతపైనే అందరి ఆశలు

నాయకుల చుట్టూ ప్రదక్షిణలు

ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిన తతంగం



2 లో..

**మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త :** పేదల కడుపునింపేందుకు ప్రభుత్వం వేల కోట్ల రాయితీలతో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న బియ్యం వినియోగదారులకు చేరకుండానే అక్రమ రవాణాతో రీసైక్లింగ్, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్లు సమాచారం. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ రేషన్‌షాపుల ద్వారా ప్రతి నెల ఒక రూపాయకే కిలో బియ్యం చొప్పున వినియోగదారులకు ప్రతి యూనిట్‌కు 6కిలోలు అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ప్రతి వినియోగదారునికి 10కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్న బియ్యం అయా రేషన్ డీలర్లే వ్యాపారులు మారి కిలో రూ.8నుండి రూ.10లచొప్పున వినియోగదారుల నుండి కొనుగోలు చేసి వాటిని వ్యాపారులకు వినియోగించడంతో వారు సులభంగా సమీపం లోని కోళ్లఫారాల యాజమానులకు కిలో రూ.15 నుండి రూ.16ల చొప్పున విక్రయిస్తూ పౌరసరఫరాలశాఖ అరకొర చేసే తనిఖీల్లో పట్టుబడుతున్న సంఘనటలు కోకల్లలు.

## పిడిఎస్ బియ్యం కోళ్ల ఫారాలకు..

# సప్లయ్

పట్టించుకోని అధికార యంత్రాంగం

మిర్యాలగూడ కేంద్ర బిందువుగా బియ్యం అక్రమ రవాణా దందా యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ సంబంధింత అధికారులు తమకు నెలవారి అందుతున్న ముడుపులతో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దందాకు అడ్డూ అదుపులేకుండా పోయింది. సంబంధిత అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్‌శాఖ కూడా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. మిర్యాలగూడ

## మైనార్టీ కార్పొరేషన్ నుంచి దరఖాస్తుల ఆహ్వానం

2లో..




2లో...

## అవినీతి అక్రమాలకు అడ్డాగా అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం!

అనంతగిరి, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వ పరిపాలనను ప్రజల దగ్గరికి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన జిల్లాలు, మండలాలను విభజించింది. దానిలో భాగంగానే 2015 సంవత్సరంలో కోదాడ మండలంలోని 13 గ్రామాలను, నడిగూడెం మండలంలోని 6 గ్రామాలను కలిపి మొత్తం గ్రామాలతో అనంతగిరి మండలాన్ని ఏర్పాటు చేసింది. మండలం ఏర్పాటు చేసిన నాటి నుండి తహసీల్దార్ కార్యాలయంలో కొందరు అధికారులు, కింది స్థాయి సిబ్బంది అక్రమాలకు, అవినీతికి తెరలేపారు. అడ్డూ అదుపు లేకుండా తమ అక్రమార్జన కోసం గతంలో ఒకరి భూమి మరొకరికి చేసి వివాదాలకు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2లో...

## గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త పిసిసితో సమానమేనని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కమిటీలో తామిచ్చిన పేర్లను పట్టించుకోలేదని, సీనియర్లకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరికీ ఒకే గౌరవం ఉంటుందన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ నుండి ఫోన్‌లో మాట్లాడి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా మాజీ ముఖ్యమంత్రి

## దళిత బంధుకోసం పైరవీలు!

(మొదటి పేజీ తరువాయి..)

దళితుల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన పథకం. అర్హులైన దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుంది.పరిశ్రమలను, ఉపాధిని, వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ఉపయోగపడుతుంది. 2021, ఆగస్టు 5న ముఖ్యమంత్రి కెసిఆర్ తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని 76 దళిత కుటుంబాలకు రూ. 7.60 కోట్లు నిధులతో ఈ పథకాన్ని ప్రారంభించారు. మొదటి విడతలో లబ్దిదారులను ఎంపిక చేసి ఒక్కొక్క కుటుంబానికి రూ. 10 లక్షలు సాయం చేసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రెండవ విడత కింద ఒక్కో నియోజకవర్గానికి 500 యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. కొన్ని నియోజకవర్గాల్లో ఇంటి జాగా లేని దళిత కుటుంబాలను పక్కన పెట్టి బిఆర్ఎస్ దళిత నేతలకు దళిత బంధును అమలు చేస్తుండడం వివాదాస్పదంగా మారుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఓ ఎమ్మెల్యే ఓ మండలంలో మాజీ ఎమ్మెల్యే స్వంత గ్రామానికి ఐదు యూనిట్లు కేటాయించగా ఈ ఐదు యూనిట్లు కూడా బిఆర్ఎస్ పార్టీ నేతలకే ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దళిత బంధు అమలుకు ఎన్ని పేర్లను జాబితాలో చేర్చినా అంతిమంగా నియోజకవర్గ ఎమ్మెల్యే చెప్పిన వారి పేర్లే ఫైనల్ అవుతున్నాయి. దీంతో ఈ పథకంపై పైరవీకారులకు వరంగా మారిందనే చెప్పుకోవాలి. కొన్ని నియోజకవర్గ ప్రజలు దళిత బంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక ఎస్సీ కార్పోరేషన్ ద్వారా చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలుస్తుంది. దళిత బంధు పథకంలో రూ. 10 లక్షల వరకు వస్తుండడంతో లబ్ధి పొందేందుకు ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతూ ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపిపి, చైర్మన్‌లతో సహా పలువురు పైరవీలు చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటి విడతలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు దళిత బంధు పరిమితం కావడం కొద్ది మందికే అవకాశం వస్తుండడంతో పోటీ తీవ్రంగా పెరిగింది. ప్రతి నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో దళిత కుటుంబాలు అర్హులైన వారు ఎక్కువ మంది ఉండడంతో చాలా మంది ఈ దళిత బంధు కోసం ఎదురుచూస్తున్నారు. తమకు అను కూలంగా ఉండేందుకు పైరవీలు చేసు_న్నారు. జిల్లాలో కమిటీ ద్వారానే ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.

## అవినీతి అక్రమాలకు అడ్డాగా అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం!

(మొదటి పేజీ తరువాయి..)

కారణమయ్యారు. మండలం నూతనంగా ఏర్పాటు అయిన సందర్భంగా ఉన్నతాధికారుల ఏమరపాటుతో దానిని కొందరు అనర్హత కలిగిన తమ చేతివాటంతో తమ స్వలాభం కోసం రైతులను ముప్పుతిప్పలు పెట్టి రైతుల రికార్డులను తారుమారు చేశారు. అటు తరువాత తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నందు గల వ్యవసాయ భూముల రికార్డులను ఆన్‌లైన్ నందు పొందుపరచమని ఆదేశాలను జారీ చేయగా ఈ సందర్భంగా అక్రమార్కులు మరొకసారి తమ చేతివాటం చూపించారు. ఒకరి భూమిని మరొకరికి, సీలింగ్ భూమిని పట్టా భూమిగానూ, విస్తీర్ణంలో మార్పులను తమ ఇష్టానుసారంగా చేశారు. ఉదాహరణకు ఒక గ్రామంలో ఒకరికి సీలింగ్ భూమిని ఒకరికి ఒక ఎకరం ఇవ్వగా 1.34 కుంటలుగాను అట్టి భూమి పట్టా భూమిగానూ నమోదు చేశారు. ఇట్టా నమోదుల మీద సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకుని క్రింది స్థాయి ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు వసూళ్లకు తెరలేపారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కార్యాలయానికి ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల నిమిత్తం విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నా, పహాణీ నకలు కొరకు రైతులు జారీ చేసుకున్నా వాటి జారీకి కూడా రైతులు జారీ చేసకున్నా వాటి జారీకి కూడా కనీసం రూ. 100 నుండి చేతికందినంతా దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా ఒకే రోజు సుమారు 20 కుల ధృవీకరణ పత్రాలను ఒక కులానికి బదులుగా మరొక కులంగా నమోదు చేసిన ఘనత కూడా ఈ కార్యాలయానికి ఉంది. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తహసీల్దార్ కార్యాలయాలకు బదిలీ చేయగా కొంత మంది ఉద్యోగులు కాదేదీ అవినీతికి అనర్హం అన్నట్లుగా ప్రవర్తించి ఒక్కొక్క స్లాట్‌కు సుమారు రూ. 1000-5000 వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదేమిటని ఆపరేటర్‌ను రైతులు ప్రశ్నిస్తే నా ఒక్కడికే ఇస్తున్నారా దాంట్లో అందరికీ ఇవ్వాలి. అయినా మీ ఒక్కరికే ఏంటి ఇబ్బంది అని అందరూ ఇస్తున్నారుగా అని అంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలకు తోడు తహసీల్దార్ కార్యాలయం వారు దోపిడీ రూపంలో మరికొంత సొమ్ము అదనంగా కోల్పోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉండగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముద్ర కోసం వెళ్లినా సరే అటెండర్ ఇది తమ పని కాదని మీ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ముద్ర వేయాలని చెప్పాలని దానికి నిర్దిష్ట రుసుము ఉంటుందని వసూలు చేయడంతో పాటుగా విద్యార్థులను దుర్భాషలాడుతూ చిన్నచూపు చూస్తుందని, మండల ఉన్నతాధికారుల కంటే క్రింది స్థాయి ఉద్యోగి ఎక్కువగా మాట్లాడుతుందని, ఏదైనా ధృవపత్రాలు కోసం వెళితే తన ఇష్టానుసారం మాట్లాడడమే కాకుండా కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపైన తన ప్రతాపం చూపుతుందని కార్యాలయం బయట చర్చించుకుంటున్నారు. తహసీల్దార్ కార్యాలయం నందు ఒక్కో ధృవపత్రానికి ఒక్కో రుసుము మీ సేవలో చెల్లించినప్పటికీ కార్యాలయంలో విధిగా చెల్లించాల్సి వస్తుందని లేని పక్షంలో అట్టి ధృవపత్రాలు జారీ కావనే విషయం బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. ఇదే విషయంగా కొందరు కార్యాలయంలో అడిగితే కొందరు అధికారులు నోటి దురుసుతో ప్రవర్తిస్తున్నారని వాపోతున్నారు. ఈ మండల కార్యాలయం ఏర్పాటు కాబడిన నాటి నుండి నేటి వరకు అనేక వివాదాలతో పలుమార్లు పత్రికలలో వచ్చినప్పటికీ ఉన్నతాధికారుల నామమాత్రమైన చర్యలతో మమ్మిల్ని ఎవరూ ఏమీ చేయలేరు అనే ఆలోచనతో సిబ్బంది తమ జులుం చూపిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర చర్యలు తీసుకోవాలని, మండల సిబ్బందిని తమ విధులను సక్రమంగా నిర్వర్తి_ంచేలా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై సంబంధిత తహసీల్దార్ వివరణ కోరగా అట్టి విషయం తమ దృష్టికి రాలేదని, తాను చర్యలు తీసుకుంటానని ఎప్పటికప్పుడు సమాధానాన్ని దాటవేస్తున్నారు.

## రాచకొండ ఉర్సును అభివృద్ధి పరుస్తా

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాచకొండ హాజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో పవిత్రమైన స్థలమని, కుల, మతాలకు అతీతంగా ఐక్యత భావంతో భక్తి శ్రద్ధలతో జరిగే ఉర్సు ఉత్సవాలు జరిగే ప్రాంతమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆయన రాచకొండలో పర్యటించారు. రాచకొండలోని మెట్ల బావి, చారిత్రాత్మక కట్టడాలను ఈ సందర్భంగా పరిశీలించారు. వాటి అభివృద్ధిపై అధికారులతో సమీక్షించారు. తెలంగాణ 31 జిల్లాల వ్యాప్తంగా హిందూ ముస్లీంలు, ముఖ్యంగా హైద్రాబాద్ జంట నగరాల ముస్లీం పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారని, నిద్ర రాత్రులు జరిపి మొక్కులు తీర్చుకుంటారని నిర్వాహకులు తెలిపారు. దర్గాలో సిసి కాంక్రిటు, హైమాస్టు లైట్లు ఏర్పాటు చేయాలని, పది మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణం, భక్తులకు మంచినీటి వసతి, జమాజ్ చేసుకునేందుకు గాను 4 గదుల హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంటనే స్ప ందించిన ఎమ్మెల్యే 2023 ఫిబ్రవరి మాసంలో జరిగే ఉర్సు ఉత్సవాలకు ముందే పనులు చేపడతామని హామీ ఇవ్వడంతో నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎండి.అక్బర్ అలీ, ముతావల్లి ఎండి.గులాం నబీ, ఎండి.సులేమాన్, ఎండి.గౌస్, ఎండి.ఇమ్రాన్, ప్రచార కర్త ఏపూరి సతీష్, రాసమల్ల యాదయ్య, రత్తిపల్లి యాదయ్య, జక్కిడి చంద్రారెడ్డి, మందుగుల బాలక్రిష్ణ, మైలారం రాములు, జక్క నాగభూషణం, ముకేష్, నల్లబోతు యాదగిరి, నర్సింహ తదితరులున్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పిడిఎస్ బియ్యం కోళ్ల ఫారాలకు సప్లయ్

(మొదటి పేజీ తరువాయి..)

డివిజన్‌లోని వాడపల్లి చెక్‌పోస్టు వద్ద సరైన నిఘా లేకపోవడంతో సదరు బియ్యం అక్రమ రవాణాకు సులువైన మార్గంగా వ్యాపారులు ఎంచుకుంటున్నారు. అరకొర జరిగే తనిఖీల్లో పట్టుబడిన పిడిఎస్ బియ్యం లారీలు ఇతర వాహనాలను విడుపించుకునేందుకు రాజకీయనాయకులను అశ్రయిస్తున్నారు. స్థానికంగా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించే వారు నేరుగా దగ్గర ఉండి లారీల్లో ఎగుమతి చేసుకున్న ఘటనలు పలు సందర్భాల్లో చోటు చేసుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు పేర్కొన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపుతామన్న అయాశాఖల అధికారులు వాస్తవంగా వాటిని అచరించకపోవడంతో వ్యాపారం జోరుగా జరుగుతోంది. ఉన్నతాధికారుల అదేశాల మేరకు అప్పుడప్పుడు నామ మాత్రం కేసులు నమోదు చేస్తూ ఒకటి అర పట్టణంలోని పలువురి వ్యాపారులపై గతంలో పిడియాక్టు కేసులు పెట్టినప్పటికి దందా అదే విధంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అయా రేషన్‌షాపుల వద్ద జిపిఎస్ సిస్టిం అమలు చేస్తే బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చుననేది పలువురు పేర్కొన్నారు.

## గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు

(మొదటి పేజీ తరువాయి..)



దిగ్విజయ్‌సింగ్‌ను నియమించారని చెప్పా రన్నారు. పార్టీ రాష్ట్ర అబ్జర్వర్‌గా దిగ్విజయ్‌సింగ్‌ను అధిష్టానం కేటాయించడం హర్షణీయమన్నారు. ఆయనకు రాష్ట్రంలోని పరిసి ్థతులపై పూర్తి అవగాహన ఉందని, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సీనియర్లతో మాట్లాడి హుజూరాబాద్‌లో టిపిసిసి ఎందుకు ప్రచారం చేయలేదో, మునుగోడు నియోజకవర్గంలో నాకు తెలియకుండా సభ పెట్టి నన్ను తిట్టడం, మార్ఫింగ్ వీడియోలనపూఇ విచారణ చేయాలన్నారు. జిల్లా కమిటీతో పాటు కొన్ని చోట్ల పీసీసీ కమిటలో బలమైన నాయకులకు చోటివ్వలేదని, గాంధీ భవన్‌లో పైరవీకారులకు ఇచ్చిన లిస్టును జిల్లా సీనియర్ నాయకులతో చర్చించలేదని, 20 మాసాలవుతున్నా జిల్లాల వారీగా పీసీసీ ప్రెసిడెంట్ మీటింగ్ పెట్టలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేశారని, ఆరోగ్యశ్రీ లేక ఎంతో మంది పేదలు అనారోగ్యాలకు గురై అప్పులపాలవుతున్నారన్నారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జనవరి నెలలో రైతు పాదయాత్రను నిర్వహిస్తామన్నారు. అనుమతి ఇవ్వకుంటే కోర్టు నుండి అనుమతి తెచ్చుకొనైనా పాదయాత్ర చేపడతామన్నారు. మరో రూ. 100 కోట్లు పెడితే సొరంగ మార్గం పూర్తి అవుతుందన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నన్ను ఎన్‌కౌంటర్ చేసినా రైతుల కోసం పాదయాత్ర చేస్తానన్నారు. ఆయన వెంట నిరంజన్‌రెడ్డి, ధైద రవీందర్, వంగూరి లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి ఉన్నారు.

## మైనార్టీ కార్పొరేషన్ నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యములో 2022-2023 ఆర్దిక సంవత్సరంలో ఆర్థిక సహాయం కోసం అర్హులైన,ఆసక్తిగల తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలు, సిక్కులు, పార్సీలు, బౌద్ధులు,జైనులు నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. రాష్ట్రంలోని మైనార్టీ కమ్యూనిటీల ఆర్థిక అభివృద్ధి, సాధారణ అభ్యున్నతి కోసం చిన్నపాటి యూనిట్లు, వివిధ అనుబంధ వ్యాపార కార్యకలాపాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకై మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ యొక్క ఎకనామిక్ సపోర్ట్ స్కీం క్రింద బ్యాంక్ లింక్డ్,నాన్ బ్యాంక్ లింక్డ్ సబ్సిడీల కొరకు దరఖాస్తుదారు వయస్సు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతము వారు 1.50 లక్షలు పట్టణ ప్రాంతము వారు 2.00 లక్షలు మించకుండా ఉండాలని, దరఖాస్తుదారు యొక్క ఆధార్ కార్డు ,తెల్ల రేషన్ కార్డు దానేలే అర్హులు. ఆసక్తిగల వారు హెచ్‌టిటిపి://టిఎస్‌ఓబిఎంఎంఎస్. సిజిజి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా అన్‌లైన్‌లో అప్లికేషన్స్ తేది 19.12.2022 నుండి దాఖలు చేయవచ్చు. ఆన్ లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ 05.01.2023. కావున మైనారిటీస్ కమ్యూనిటీ వారు ఈ అవకాశమును సద్వినియోగపరచుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ ఈప్రకటనలో పేర్కొన్నారుఇతర వివరములకు చరవాణి నెంబర్ (9494345471,7386565655) సంప్రదించాలన్నారు.

# టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయండి

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్.ప్రసాద్

*చింతపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త*

నేడు ఖమ్మంలో జరిగే టిడిపిపార్టీ బహిరంగసభను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాటకొండ నరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మాల్ విటినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి వేలాది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలిరావాలని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం నుండి సుమారు 2వేల మంది కార్యకర్తలు ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలించేందుకు పార్టీ అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు పేర్కొనాన్నరు. తెలంగాణ రాష్ట్రంలో రాబోవు పాలన తెలుగుదేశంపార్టీ



2024లో తిరిగి అధికారం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాలలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమనాన్నరు. తెలుగుదేశం పార్టీకి గ్రామస్థాయిలో కారయకర్తలు నేటి వరకు మారలేదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని సంతరించుకునేందుకు నారా చంద్రబాబు నాయుడు ఖమ్మం బహిరంగ సభ నుండి పునర్ నిర్మిస్తున్నారని పేర్కొన్నారు.

# ఎల్లవేళలా ప్రజల పక్షాన సిపిఐ

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*



ఎల్లవేళలా ప్రజల పక్షాన సిపిఐ నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సోమగాని కృష్ణ అధ్యక్షతన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా పోరాటాలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆదినుండి కార్మిక, కర్షక బహుజన వర్గాల పక్షాన నిలుస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ ఇవ్వలేదని అవసరమైన వారికి నమోదు చేసుకునే అవకాశం ఇవ్వలేదన్నారు. ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6లక్షలు నగదును అందించాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్‌రూంలుబూచిగా చూపిన టిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ లబ్ది చేకూర్చాలన్నారు. దళిత బంధు పథకాన్ని యూనిట్లపరంగా వర్తింపజేసి అధిక మందికి లబ్ది చేకూర్చేలా చూడాలనాన్నరు. రైతులకు రుణమాఫీని రూ.1 లక్ష ఒకేసారి చేయాలని కోరారు. వివిధ రకాల పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు నిరంతరం అవకాశం కల్పించాలన్నారు. ఈనెల 21న ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 26న సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గసభ్యులు జక్కుల రమేష్, జాల వెంకన్న, సుందరి పద్మ, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో యువకునికి జీవిత ఖైదు

*గరిడేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం జరిగిన హత్య కేసులో యువకునికి జీవిత ఖైదీ మంగళవారం సూర్యాపేట అదనపు స్పెషల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కేసు విషయంపై ఆయన మాట్లాడుతూ మండలంలోని వెలిదండ గ్రామంలో2017 సంవత్సరంలో కృష్ణ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన మంగళగిరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గొడ్డలితో దాడిచేయగా చనిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనలో కృష్ణ భార్య మాధవికి కూడా గాయాలయ్యాయని ఈ ఘటనపై మాధవి ఫిర్యాదు మేరకు అప్పటి గరిడేపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. హత్యకేసుపై పోలీసులు అందించిన సాక్ష్యాల ఆధారంగా చేసుకొని తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అప్పటి సిఐ మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డిలు విచారణ జరపగా ప్రస్తుత సిఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ కొండల్‌రెడ్డి ఎప్పటికప్పుడు విచారణ చేస్తూ సరైన సమయంలో సాక్షులను ప్రవేశపెట్టడంతో నిందితునికి జీవితఖైదు పడినట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందితో పాటు పిపి త్యాగరాజ్, లెజండ్ ఆఫీసర్ కృష్ణ, కోర్టుపిసిసైదులును ఆయన అభినందించారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ ఎస్ఐ వెంకటరెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్ గ్రహీతకు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ కామిశెట్టి సతీష్‌కుమార్ హైద్రాబాద్ నుండి బెస్ట్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా ఎంపికై ఆలిండియా గ్లోబల్ బిజినెస్ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక గాంధీ హాస్పటల్ మేనేజ్‌మెంట్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీళ్లు, ఎముకల నొప్పులతో బాధపడుతున్న ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సలహాలు, సూచనలు ఇస్తూ ఆర్థ్రైటిస్, మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. అబ్బిమళ్ల చిన కోటి విజయ్‌కుమార్, గెల్లి అప్పారావు, బొల్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాలలు రాజకీయంగా ఎదగాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మాలలు హక్కుల కోసం ప్రతి మాల రాజకీయంగా ఎదగాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. ఇటీవల మాల మహానాడు రాష్ట్ర మహిళ కార్యదర్శిగా నియమితులైన పట్టణానికి చెందిన చప్పిడి సావిత్రిని శాలువాతో ఆయన ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నినాదంతో మాలలు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాల కేటాయింపులో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని అనాన్నరు. మాలలు రాజకీయ, ఆర్థిక,సామాజిక శక్తిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జంగాల శ్రీను, రేకుల భద్రయ్య,ఈ లక్కమళ్ల మధుబాబు, చింతమళ్ల పాండు, రంగయ్య, లకుమారి లింగయ్య, మహేష్ పాల్గొనాన్నరు.

# తెలంగాణ స్టేట్ మాథ్స్ ఫోరంలో విద్యార్థి ప్రతిభ

*హుజూర్‌నగర్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ స్టేట్ మాథ్స్ ఫోరంలో పాల్గొన్న టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ జెసి(బి) హుజూర్‌నగర్ 10వ తరగతి విద్యార్థి బి.లక్ష్మీనర్సింహ ఈ నెల 17న జరిగిన మండల స్థాయి పోటీలలో తెలంగాణ స్టేట్ మాథ్స్ ఫోరంలో మొదటి బహుమతి గెలుచుకునాన్నడు. ఈనెల 19న జరిగిన జిల్లా స్థాయి పోటీలో మొదటి బహుమతిని గెలుచుకున్నాడు. ఈనెల27న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయాయ్యడు. ఎంపికైన విద్యార్థి బి.లక్ష్మీనర్సింహను ప్రిన్సిపాల్ సిహెచ్.రాధాకృష్ణమూర్తి, గణిత ఉపాధ్యాయ బృందం రమేష్, రాణి, యాస్మిన్, శోభారాణిలు అభినందించారు.

# కట్టా నర్సింహారెడ్డి 33వ, వర్ధంతి సభను జయప్రదం చేయండి

*రాజపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

దున్నే వారికే భూమి నినాదంతో రైతాంగ పోరును సాగించిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, రైతు, కూలీ సంఘం జిల్లా నాయకులు,టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి 33వ, వర్ధంతిని 2023, జనవరి 5న, ఆలేరు టీఎన్‌జీఓ భవన్‌లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ కోరారు. మంగళవారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోవర్ధంతి సందర్భంగా సభ ఏర్పాటు చేశామని, కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి సర్పంచ్‌గా,పీడిత ప్రజల విముక్తి కోసం సాగించిన పోరాటాలను,త్యాగాలను గుర్తు చేసుకుంటూ, విప్లవ ఆశయాల సాధనకు మరింత దృఢ దీక్ష వహించడంలో భాగంగా, మరియు కేంద్ర, రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ వర్ధంతి సభ ను నిర్వహిస్తున్నామని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు బర్మ బాబు, ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సబ్యులు కొంగర సాయిరాం, ఇంజ శ్రీనివాస్, పీఓ డబ్ల్యూ జిల్లా కమిటీ సబ్యురాలు గడ్డం పద్మ, పీవైఎల్ డివిజన్ అద్యక్షుడు పాకాల నరేష్, రాజు, నర్సింహులు, కటకం భాను తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి:

## సిపిఐ నాయకులు కొల్లూరు రాజయ్య

*రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు లక్షల రూపాయలు ఈ మూలకు సరిపోవని కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్‌కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సబ్యులు హేమలత, ఆదినారాయణ, జంగా అంజయ్య నంద మల్లేశం, సతీష్, చిన్న శ్రీను పాల్గొన్నారు.

# ఈనెల 22న క్రిస్మస్ ప్రేమ విందు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*

క్రిసమ్మస్ సందర్భంగా ఈనెల 22న నేరేడుచర్లలోని ఎస్‌కెఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం, మధ్యాహ్నం 12 గంటలకు ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ వాసికర్ల సరిత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఆర్డీవో వెంకారెడ్డి హాజరవుతారని, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**సర్టిఫికెట్ పోయినది**

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డు నందాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన సచిన్ నందాపురం నుండి ఆటోలో తిరుమలగిరికి వస్తుండగా మార్గంమధ్యలో ఇంటర్ లాంగ్ మెమో పడిపోయినది. ఎవరికైనా దొరికినట్లయితే తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో గానీ, లేదా మాకు గానీ నేరుగా సంప్రదించి ఇచ్చినట్లయితే తగిన పారితోషికం ఇవ్వబడుతుందని అన్నారు.

**తిరుమలగిరి ఎస్ఐ సెల్: 944 0700061 లేదా 9849288198 నెంబర్లకు తెలియజేగలరు.**

## ఎస్సై ముత్తయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*నాగారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



నాగారం మండల ఎస్సై ముత్తయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సై ప్రజలకు రక్షణ కల్పించకుండా అధికార పార్టీ నాయకులకు వంత పాడుతు ప్రతిపక్ష నాయకులను అధికార పార్టీలో చేరమనడం హెయమైన చర్యని పేర్కొన్నారు. వెంటనే జిల్లా ఎస్పీ స్పందించి ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ గాని నరసయ్య కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం ,కొమ్ము య క స్వామి అనంతుల సోమేష్ మంగ దు డ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం

### చైర్మన్ శంకరయ్య

*ఆలేరు టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



సీఎం సహాయనిధి చెక్కులు పేద కుటుంబాలకు ఓ వరమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం నగర పురపాలక సంఘం వివిధ వార్డులలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు దాసి నాగలక్ష్మి సంతోష్,బేతి రాములు, రాయపురం నర్సింహులు,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పట్టణ జనరల్ సెక్రెటరీ కుండే సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబెర్ సీసా రాజేష్, సంతోష్, ముదిగొండ శ్రీకాంత్, బాలరాజు, ఎండీ ఫయాజ్, వార్డ్ అధ్యక్షులు నారాయణ సిద్దులు, అందె భారత్, కటకం రవి, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*నూతనకల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



ఇటీవల మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన బొమ్మ కంటి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం తుంగతుర్తి శాసన సభ సభ్యుడు గాదరి కిసోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొచ్చెర్ల బాబు బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న , రైతు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్ రావు సంద జ్యోతి గాజుల ఉపేందర్ దాసరి బాబూరావు విద్యా కమిటీ చైర్మన్ కొరివి సైదులు సీనియర్ నాయకులు బంటు యాదయ్య , కట్ట వెంకన్న , నక్క వెంకన్న , గాజుల వీరస్వామి , మల్లెబోయిన ప్రవీణ్ , బొమ్మెరబోయిన మల్ల య్య, బంటు శ్రీను , నెళ్లట్ల కృష్ణ , సంకి పాంచి , తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతి

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై డానియల్ తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం కుక్కడం గ్రామానికి చెందిన మల్లం సాగర్(28) తాను నిర్వహిస్తున్న కిరాణా షాపుకు సామాను కొనుగోలు కోసం తుంగతుర్తికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా కొత్తగూడెం శివారులో జాతీయ రహదారి దిగి గుమ్మడవెల్లి రోడ్డు వైపు వెళుతుండగా అతివేగంతో అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేటకు తరలి స్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు .మృతుడి తండ్రి బిక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ

*నాగారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



నాగారం మండల కేంద్రంలో ఉన్న సిఎస్ఐ చర్చిలో మంగళవారం కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య మాట్లాడుతూ ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతీక్ రెడ్డి సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి సీఎస్ఐ గ్రూప్ చైర్మన్ డి పురుషోత్తం సెక్రటరీ కడారి సోమయ్య రత్నాకర్ జాజుల శ్రవణ్ ఎలుక కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దానం మహాదానం

*ఆలేరు టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



విద్యాదానం మహాదానమని టీపీసీసీ మెంబర్ జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులు జనగాం సుశీల నరసింహారెడ్డి జ్ఞాపకార్థ నిమిత్తం విద్యార్థి విద్యార్థినులకు కళాశాల లైబ్రరీకి 20వేల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ సత్య నారాయణ ఇన్చార్జి లైబ్రరీ వెంకటేశం అధ్యాపకులు రేవతి డాక్టర్ జైపాల్ రాజు డాక్టర్ హరిత కిషన్ మల్లేశం నందకుమార్ నరేందర్ బాలరాజు సరిత నవనీత విద్యార్థుల మానస అఖిల వినోద్ నాగరాజు ఉదయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి పలువురి పరామర్శ

*అర్వపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఇటీవల చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాగితాల శ్రీరాములు నీ జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ , బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, అర్వపల్లి సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, ఖీళీ పార్టీ నాయకులు కాపా వెంకటేశ్వరరావు, కొప్పుల సోమిరెడ్డి, బైరబోయిన పెద్దులు,కోటమర్తి మల్లయ్య, అరిగే నాగరాజు, యల్లయ్య, మహేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి

*మోతె, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి మంగళ వారం మోతే మండలంలోని రాఘవపురం గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన కాంపాటి సాలయ్య కుటుంబ సభ్యులను, మామిల్లగూడెం గ్రామంలో నవీలే వెంకటనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, సర్పంచ్ చెరుపల్లి యల్లయ్య , మాజీ ఎంపీటీసీ గుండెపురి వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు గడ్డి కొప్పుల వీరారెడ్డి, కొరివి సైదులు,నవెలే శ్రీను ,కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

*దేవరకొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



అక్రమంగా 75 బస్తాలలో తరలిస్తున్న 30 క్వింటాల రేషన్ బియ్యాన్ని మండలంలోని ఇద్దంపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు పటుకున్నారు. మంగళవారం సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా టీఎస్ 31 టిఏ4145 గల అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో అక్రమ కొనుగోలుదారులు వెల్దండ కు చెందిన ఎడ్ల తిరుపతి, చారకొండ కు చెందిన దాసర్ల శ్రీను, వాహనానికి ముందు కారులో పైలటింగ్ చేస్తున్న కారు డ్రైవర్ రంగినేని రాము, జింకల సాయిలు పై కేసులు నమోదు చేశారు, రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి సివిల్ సప్లై అధికారులకు అందజేయనున్నట్లు సీఐ వెల్లడించారు.

## క్రైస్తవులకు ప్రేమ విందు

*మద్దిరాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న క్రిస్మస్ గిఫ్ట్ లను మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.ఏ రజాక్. ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొని వారికి భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జకి శ్రీరామ్ రెడ్డి, తాసిల్దార్ అమీన్ సింగ్, సర్పంచ్ వెలుగు వెంకన్న, నాగెల్లి శ్రవణ్ కుమార్, పాస్టర్ల సంఘం నియోజకవర్గ కన్వీనర్ స్వామి దాస్ యాదవ్, వాసు, ఆయా గ్రామాల పాస్టర్లు క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## 100వ, రోజు సాధన కమిటీ సభ్యులపై కేసు నమోదు

*రాజపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని కోరుతూ సాధన కమిటీ పేరుతో జేఏసీ చేస్తున్న పలు కార్యక్రమాల్లో భాగంగా రిలే దీక్షల 100వ, రోజు అయిన గత నెల 17వ, తేదీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సాధన కమిటీ సభ్యులపై రాజపేట పోలీసులు అదే రోజు కేసు నమోదు చేశారు. అనుమతి లేని ర్యాలీ నిర్వహించినందుకు పోలీసులకు లభించిన ఫోటో ఆధారాల ప్రకారంగా 20 మందికి పైగా వ్యక్తులపై కేసు నమోదు చేశారు. త్వరలో వారికి నోటీసులు అందజేయనున్నారు.

# పేద విద్యార్థుల చదువుకు సంపూర్ణ సహాయం

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త

పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సంపూర్ణ సహకారం అందిస్తూ తాను ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి ఆర్థిక సహాయం అందిస్తానని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా పట్టనంలోని ఎన్‌జి కళాశాలకు రూ. 10 లక్షలు, ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలక ఉ రూ. 15 లక్షలు, ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు రూ, 10 లక్షల చెక్కులను ఫర్నిచర్ కోసం రూ. 35 లక్షల చెక్కులను అందజేశారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ ఇంటర్ ప్రధమ సంవత్సరంలో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించిన తేజస్విని అనే విద్యార్థినికి రూ. 25 వేలు, ఎంబిబిఎస్ సీటు సాధించిన మాన్యంచెల్కకు చెందిన అలివేలుకు రూ. 75 వేలు అందజేశారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, లైబ్రేరియన్ సుంకరి రాజారాం, దుర్గాప్రసాద్, మునావర్ అమీనా, నిరంజన్‌రెడ్డి, గోనారెడ్డి, వంగూరి లక్ష్మయ్య, దైద రవీందర్, గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




నల్లగొండ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణలోని లెప్రసీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అదే విధంగా పట్టణ పరిధిలోని 3వ వార్డు శేషమ్మగూడెంలో నిర్వహించిన హోలీస్పిరిట్ మినిస్ట్రీస్ 18వ మందిర వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వట్టపల్లి శ్రీనివాస్, తీగల జాన్‌శాస్త్రి, మారగోని గణేష్, భాస్కర్, పేర్ల జానయ్య, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు అందుకున్న కమీషనర్



నల్లగొండ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

విద్యుత్ ఆదా చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్టేట్ ఎనర్జీ కన్వర్వేషన్ అవార్డును మంగళవారం మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి అందుకున్నారు. హైద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ రమణాచారి, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. గతంలో నెలకు రూ. 17.50 లక్షల బిల్లు మున్సిపాలిటీకి రాగా కమీషనర్ తీసుకున్న పట్టణ సుందరీకరణతో పాటు వద్యుత్ ఆదాకు జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రస్తుతం నెలకు రూ. 16 లక్షల బిల్లు వస్తుంది. ప్రతి నెలా రూ. 1.50 లక్షలు ఆదా అవుతుండడంతో ఏడాదికి మున్సిపాలిటీకి రూ. 18 లక్షలు ఆదా అవుతుంది. నల్లగొండ మున్సిపాలిటీ విద్యుత్ ఆదా చేసినందుకు స్టేట్ అవార్డుకు ఎంపికైంది.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు



కోదాడ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దున్నపోతుల శ్రీను బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, నాయమకలు వెంపటి మధుసూదన్, షేక్ మదార్, సత్యనారాయణ, పున్నయ్య, పాషా, చంటి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకురాలు మృతి

మునగాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు తోకల లక్ష్మమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆకుపాములు గ్రామపంచాయితీలో మూడు పర్యాయాలు సిపిఎం పార్టీ తరపున వార్డు సభ్యురాలుగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. గ్రామాభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి గుండు కరుణాకర్, వేమూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ అల్లి పద్మ, చిన్నరామయ్య, బారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మునగాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోవద్దని ఎస్ఐ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాన సాంస్కృతిక సారధి కళాజాత ప్రదర్శన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అవకాశాలు కల్పించి ప్రతి పథకం అందించే విధంగా కృషి చేస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూడాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల లక్ష్మణ్, కాటి నాగరాజు, మేడిపల్లి వేణు, కుందమళ్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, జి. వెంకటేశ్వర్లు, నాగార్జున, పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన



నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా మంగళవారం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వాసికర్ల శేషుకుమార్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు, గైడ్ టీచర్లు వరి పొలంలో నాట్లు వేశారు. అనంతరం వ్యవసాయ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఆగ్రోస్ వ్యవసాయం గురించి వివరించారు. వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, టీచర్లు వేణుగోపాల్, అశోక్‌గౌడ్, అక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటల వివరాలు నమోదు చేసుకోవాలి



నాంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

రైతులు యాసంగి సీజన్‌లో సాగు చేసే పంటల వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డి. ఎల్లయ్య సూచించారు. మంగళవారం మండల పరిధిలోని టిపిగౌరారం గ్రామంలో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. రైతులు యాసంగి సీజన్‌లో సాగు చేసే పంటల వివరాలను సంబంధిత క్లస్టర్ ఏఈవోల వద్ద నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. అందులో భాగంగా క్షేత్రంలో ఉన్నటువంటి మామిడి తోటలు, నిమ్మ తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విజయ ఉన్నారు.

## మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా వెంకట్రాములు

నిడమనూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా సామా వెంకట్రాములును జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మాక్ డ్రిల్‌పై అవగాహన సదస్సు



పాలకవీడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రమాద సమయంలో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఆధ ్వర్యంలో అగ్ని ప్రమాదాల విపత్తులను ఎదుర్కొనే పద్దతులపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, భారీ అగ్ని ప్రమాదాల్లాంటి విపత ్కర పరిస్థితుల్లో నిరంతర సేవలందిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ దళాలను కొనియాడారు. ప్రమాద సమయాలో ్ల తీసుకోవాల్సిన చర్యలను, వైద్య చికిత్సలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సీజీఎం నాగమల్లేశ్వరరావు, సూర్యనారాయణ, ఆర్డీవో వెంకారెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపిపి భూక్యా గోపాల్, జడ్పీటీసి బుజ్జి మోతీలాల్, హుజర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, ఎంపిటిసి నేమానాయక్, ఎస్ఐలు సైదులు, నవీన్‌కుమార్, ప్రసాద్, ఫైర్ ఆఫీసర్ శంషుద్దీన్, ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ బబ్లూ బిశ్వాస్ పాల్గొన్నారు.

## స్టడీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులు స్టడీ హాల్‌ను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నతంవగా ఎదగాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గాయత్రినగర్‌లో రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ షెడ్యూలు కులాల అభివృద్ధిశాఖ భవనంలో స ్టడీ హాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల కోసం అన్ని రకాల సదుపాయాలు, సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సల్మాభాను, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కళాశాల డైరెక్టర్ పడిదెల నవీన్‌కుమార్, వట్టిపల్లి శ్రీనివాస్, తీగల జాన్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ క్రమబద్ధీకరించాలి -ముగియనున్న ప్రొహిబిషన్ కాలం

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్

నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతంలో భాగంగా గ్రామాల అభివృద్ధిలో, సమస్యల పరిష్కారానికై జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిది. గత నాలుగేళ్లుగా గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యమై పర్యవేక్షణ చేస్తూ అందరినీ కలుపుకుపోతూ అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్నారు. ఎన్నో రకాల విధులను నిర్వర్తిస్తున్నారు. సమయంతో పని లేకుండా ఎప్పుడు సమస్య వస్తే అందుబాటులో ఉంటూ విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు. అధికారులు ఎప్పుడు సమావేశాలు నిర్వహించినా, ఏ నివేదికలు సమర్పించాలన్నా అప్పటికప్పుడే సమాచారాన్ని అందిస్తూ తమ వంతు భాద్యతలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో పంచాయితీ కార్యదర్శుల కొరత ఏర్పడడంతో తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి శ్రీకారం చుట్టింది. 2019కు ముందు మూడు, నాలుగు గ్రామాలకు ఒకే పంచాయితీ కార్యదర్శి ఉండేవారు. దీంతో పనిభారం అధికమై కార్యదర్శులు ఇబ్బందులు పడ్డారు. పనుల్లో కూడా జాప్యం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో 2019, ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను నియమించింది. నోటిఫికేషన్ జారీ చేసి రాత పరీక్ష నిర్వహించి ఇంటర్వ్యూల అనంతరం వారి అర్హతల ఆధారంగా నియమించారు. మూడు సంవత్సరాల పాటు ప్రొహిబిషన్ కాలం ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ప్రొహిబిషన్ కాలంలో నెలకు రూ. 15 వేలు వేతనం చెల్లించేలా ప్రభుత్వం నిర ్ణయించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 2019లో 9300 మంది పంచాయితీ కార్యదర్శులు నియామకమయ్యారు. 8 ఆగస్టు 2021న వేతనాలను రూ. 15 వేల నుండి రూ. 28718లకు పెంచింది. అదే విధంగా ప్రొహిబిషన్ కాలాన్ని మూడు సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2023, ఏప్రిల్ 11 నాటికి నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలం పూర్తి కావస్తున్న నేపథ్యంలో సర్వీస్ క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్‌లో కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటున్నారు. ముందుగా నోటిఫికేషన్‌లో ప్రకటించిన విధంగా మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని అమలు చేయకపోవడం ఫలితంగా ఇబ్బందులు కలుగుతాయంటున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వానికి ఎన్నో పర్యాయాలు పంచాయితీ కార్యదర్శుల అసోసియేషన్ నాయకులు విన్నవించారు. అందుకు సంబంధించిన ఫైల్ ఏ మేరకు పూర్తి అయిందో అర్థం కాని పరిస్థితి నెలకొందంటున్నారు. గ్రామాల్లో ఇళ్ల పన్నులు వసూళ్లు మొదలుకుని శానిటేషన్, ఈజీఎస్ పనుల పర్యవేక్షణ, బిఎల్‌వోలు నిర్వహించే పనులు, వివిధ రకాల దృవీకరణ పత్రాలతో పాటు మరెన్నో పనులను పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సమస్యలు పరిష్కరించకపోవడం అన్యాయమంటున్నారు. పంచాయితీ కార్యదర్శులపై పర్యవేక్షణ ఎంపిడివో, ఎంపీవోలలో ఒక్కరికే మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలంటున్నారు. గ్రామపంచాయితీ కార్యాలయాల్లో సాంకేతికపరమైన పనుల నిర్వహణకై సౌకర్యాలైన ట్యాబ్, ఇంటర్‌నెట్ సదుపాయాలు కల్పించాలంటున్నారు. పంచాయితీ కార్యదర్శుల నియామకాల్లో అవుట్ సోర్సి ంగ్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రస్తుతం ఓపిఎస్‌లుగా పనిచేస్తున్న వారిని జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పరిగణించాలని కోరుతునా ్నరు. అంతే కాకుండా 317 జీవోతో కొందరు పంచాయితీ కార్యదర్శులు స్థానికతను కోల్పోయి కుటుంబాలకు దూరమై ఇబ్బందులకు గురవుతున్నందున సదరు జీవోను వెంటనే సవరించి కొత్త జోనల్‌ల ప్రకారం క్యాడర్ ఎవరి జోన్ పరిధిలో వారికి తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని సంఘ నాయకులు కోరుతున్నారు. క్లస్టర్ విధానాన్ని సవరిస్తూ ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం నాలుగు గ్రేడ్‌లను కొనసాగించాలంటున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను వెంటనే క్రమబద్ధీకరించాలని పలువురు కార్యదర్శులు, కార్యదర్శుల సంఘం నాయకులు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

కోదాడ రూరల్, ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూచిపూడి తండాలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించడంతో ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక సేవలో ఉండడంతో పాటు నైతిక విలువలతో పాటు సమాజ శ్రేయస్సు పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మాలధారులు దీక్షలు విజయవంతం కావాలన్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



ఎంపిపి కవితారెడ్డి, నాయకులు వెంపటి మధుసూదన్, సర్పంచ్ సైదా, మాజీ సర్పంచ్ బాబూరావు, సుఖ్య, లక్ష్మణ్, బాలాజి, సాగర్, లవకుశ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, ప్రభాతవార్త

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పెద్ద చెరువు నందు 100 శాతం సబ్సిడీతో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను వదిలిన సందర్భంగా మా ట్లాడు తూ కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుం దని, మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లలో ఉచిత చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కోటి ఉచిత చేప పిల్లలను వదలనున్నట్లుతెలిపారు. పెరిగిన చేపలను అమ్ముకునేందుకు సబ్సిడీపై లగేజి ఆటోలు, మోపెడ్ బైక్‌లు, పరికరాలు కూడా ప్రభు త్వం అందజేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విధంగా వంద శాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. చేపల పెంపకం కోసం సీడ్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధిలో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మున్సిపల్



వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, డిసిసిబి డైరెకర్ వీరస్వామి, చందు నాగేశ్వరరావు, మైసా రమేష్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, ఖాజా మొహినుద్దీన్, మదార్, సాదిక్, బ్రహ్మం, కందుల చంద్రశేఖర్, వంటిపులి రమా శ్రీనివాస్, అపర్ణ వెంకట్, కమదన చందర్‌రావు, మర్రి సంతోష్, బత్తుల ఉపేందర్, గంధం పాండు, కంటు నాగార్జున, మత్స్యసహకార సంఘం సభ్యులు, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు పార్టీ నిరసన దీక్ష

కోదాడ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజు మాదిగ ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూమలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని నమ్మించి ద్రోహం చేసిన బిజెపితో తాడోపేడో తేల్చుకోవడానికి యావత్ మాదిగ జాతిత సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా బిజెపి నేతలు గ్రామాల్లోకి వస్తే అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరిస్తూ ఎస్సీ వర్గీకరణ చేయకుండా దూరం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి ఆంజనేయులు, బాణోతు బాబునాయక్, బొడ్డు కుటుంబరావు, పిడమర్తి వెంకట్రావ్, వడ్డేపల్లి కోటేష్ మాదిగజలంధర్, భగత్, ఏపూరి సత్యరాజు, పాషా, వంగూరి శ్రీను, వడ్డేపల్లి రామకృష్ణ, సిద్దెల శ్రీను, పందిటి నవీన్‌కుమార్, మల్లెపంగు సూరి, చేకూరి కృష్ణ, పులి నాగేశ్వరరావు, నూకపంగు గురవయ్య, చామకూరి మధు, మీరకంటి అంజి పాల్గొన్నారు.

## నిధుల వినియోగంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన



నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ పద్ధతిపై స్థానికంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. నడిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడారు. పాఠశాలలకు ఖర్చు చేసే నిధులన్నీ పిఎఫ్ఎంఎస్ ద్వారానే ఖరు ్చ చేయాలని, చేసిన ఖర్చులను ఆన్‌లైన్‌లో చూపించాలని పేర్కొన్నారు. ఈ విధానంపై ఉపాధ్యాయులకు పూర్తి స్తాయిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులన్నీ క్రమపద్ధతిలో ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, సిహెచ్. భిక్షం, శ్రీనివాసరావు, ఉపేందర్‌రావు, రమేష్, సైదులు, రెహ్మాన్, సుజాత, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఎఐటియుసి జాతీయ సభ్యులుగా శ్రీనివాసరావు

కోదాడ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులుగా పట్టణానికి చెందిన మేకల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని అల్లపూజ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 42వ జాతీయ మహాసభల్లో ఆయనను నియమించినట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుండి మొదలైన తన రాజకీయ ప్రస్తావన జాతీయ స్తాయిలో ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కిట్స్‌లో క్యాంపస్ నియామకాలు



కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం టాస్క్ , అన్‌స్కూల్ కంపెనీ ఆధ్వర్య ంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఇతర కళాశాలల నుండి 320 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 12 మంది విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ నాగార్జునరావులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపీవో అజాజ్, స్రవంతి, జనార్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిద్దిడమే లక్ష్యంగా పనిచేస్తా



కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఎన్ని అడ్డంకులు సృష్టించినా పట్టణాన్ని అభివృద్ధిలో అగ్రస్థానాన నిలుపుతానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీపురంలో గల రెండవ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ. 20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు వేనేపల్లి చందర్‌రావు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావులతో కలిసి ఆమె శంఖుస్థాపన చేశారు. పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీలో కొందరు అధికారులు, వార్డు కౌన్సిలర్లు సహకరించకున్నప్పటికీ, ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపునేని పద్మ నాగేశ్వరరావు, బాణోతు రమణానాయక్, కైలాస్వామినాయక్, నాయకులు బషీర్, సాదిక్, గురునాథం, చందే, నాగులు, మీరా, రమేష్, ఉమర్, జానీబాబా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలలో వసతులు కల్పించాలి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలలో వసతులు కల్పించి క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలుచేసుకోవాలని బిఎస్‌పి జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్‌కుమార్ కోరారు. ఆయన మంగళవారం నేరేడుచర్లల ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలను బోర్డులకే పరిమితం కాకుండా అవసరమైన క్రీడా సామాగ్రిని సమకూర్చాలన్నారు. ఈ క్రీడా ప్రాంగణాలలో గోతులు, కర్రలు పాత దంతోనే సరిపెట్టారని, క్రీడా సామాగ్రి లేకపోవడం వలన పోలీస్ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ఉపయోగించుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ కోశాధికారి సయ్యద్ హుస్సేన్, మండల కన్వీనర్ వాసా కరుణాకర్, తక్కెళ్ల నాగార్జున, వినయ్, అశోక్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సభలను జయప్రదం చేయాలి

*మేళ్ళచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘ సమావేశంలో సంఘం ముఖ్య నాయకులు హుస్సేన్, గొట్టెపు సైదులు మాట్లాడుతూ ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు ఖమ్మంలో జరుగువ్యవసాయ కార్మిక 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలలో వ్యవసాయ కార్మికుల, ఉపాధి కూలీల సమస్యలపై సుదీర్ఘమైన చర్చ ఉంటుందన్నారు. గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గుండు సైదులు, కిన్నెర వెంకన్న, రామయ్య, మల్లయ్య, చినపంగు వెంకన్నతోపాటుపెద్దసంఖ్యలో వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా మహ్మద్ సద్దాం

*దామరచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా దామరచర్లకు చెందిన మహ్మద్ సద్దాంను ఎంపిక చేసినట్లు మంగళవారం పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దామరచర్లకు చెందిన సద్దాం విద్యార్ధి దశ నుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో ముందున్నారు. అతని శ్రమకు గుర్తింపుగా పార్టీ గుర్తించి బాధ్యతలు అప్పగించిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని కొనసాగించేందుకు ప్రతినిత్యం కృషి చేస్తానని సద్దాం అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సద్దాం ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఈనెల 23న పిఎం ఈజిసి అవగాహన సదస్సు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఈనెల 23న నేరేడుచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎండివో శంకరయ్య మంగళవారం తెలిపారు. ఉత్పత్తి రంగం లో రూ.50లక్షలు, సేవారంగంలో రూ.20లక్షల వరకు ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే ఉత్సాహవంతులైన యువతీ,యువకులు, పారిశ్రామికవేత్తలు ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు, ఈ పథకానికి 15 నుండి 35 శాతం సబ్సిడీ ఉంటుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజాపంథా నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

*తిరుమలగిరి డిసెంబర్ 20 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి చేయాలని తిరుమలగిరిలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసాన్ని ముట్టడించడానికి వెళుతున్న సిపిఐ,ఎంఎల్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు కార్యకర్తలను మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఐ,ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్రకార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా అభివృద్ధి పనులు కుంటు పట్టిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని ప్రకటించిన బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని విస్మరించి స్వంత లాభంపై దృష్టి పెట్టారన్నారు. నియోజకవర్గంలో రోడ్లుఅస్తవ్యస్థంగా తయారయ్యాయన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బస్‌డిపో, నియోజకవర్గకేంద్రంలో 100 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వీటన్నింటినీ ఎమ్మెల్యే ఎన్నికల ముందు హామీ ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని అభివృద్ధిపై ప్రశ్నించే వారిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామికవాదులు అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లాకార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, వ్యవసాయ కార్మిక రాష్ట్ర నాయకులు అంజన్న, ఏఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ రామోజీ, పివోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింహాద్రి, లీలక్క, దుర్గన్న, వెంకన్న, ఉప్పలమ్మ, జిల్లా నాయకులు పరుశురాం, పార్టీ డివిజన్ నాయకులు లక్ష్మన్న, శోభన్, సుగుణక్క తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి డిసెంబర్ 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద క్రైస్తవ సోదరులకు కానుకగా ప్రభుత్వం ఇచ్చే దుస్తులను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవులకు ముఖ్య పర్వదినమైన క్రిస్మస్‌ను పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దసరా, రంజాన్ పండుగల సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తూ పేదల గుండెలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని కులాల, మతాలకు అండగా ఉంటూ వారి క్షేమం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. నాడు తెలంగాణ నేడు బిఆర్ఎస్‌గా ఏర్పడి ఈ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణ పార్టీని ఆదరించిన విధంగానే దేశంలో బిఆర్ఎస్‌ను ఆదరిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు,ఎంపిపి నెమరుగొముల స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జడ్పీటిసి దూపటి అంజలి, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తహసిల్దార్ రమణారెడ్డి, క్రైస్తవ సోదరులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ, దడ్వాయిలకు దుస్తులు పంపిణీ

*తిరుమలగిరి డిసెంబర్ 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి మార్కెట్ యార్డులో పని చేస్తున్న హమాలీ, దడ్వాయి, స్వీపర్లకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ కమిటి సాధారణ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం మార్కెట్ ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి అని రైతుల క్షేమం కోసం పాటుపడుతూ రైతులకు రైతుబంధు సంవత్సరానికి ఎకరాకు రూ.10వేల చొప్పున పెట్టుబడికోసం ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతుగా సహకారం అందించి అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్, మార్కెట్ కమటి చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపిపి స్నేహలత, జడ్‌పిటిసి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీదర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కావేరికి లయన్స్‌క్లబ్ రూ.1.10లక్షల ఆర్థిక సహాయం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ఈనెల 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పిల్లలమర్రి కావేరికిమంగళవారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.1 లక్ష 10 వేలు కావేరి తల్లి కళ్యాణికి అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తండ్రి,తమ్ముడిని కోల్పోయి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా కావేరి కుటుంబానికి అండగా నిలవాలని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విరాళంగా సేకరించిన డబ్బులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, బట్టు మధు, కందిబండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, నీలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మోతే మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి పున: ప్రతిష్ట, కీర్తి ధ్వజ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయాలకు దానధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు. ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలన్నారు. సమాజంలో మానవ సంబంధాలు నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పెంపొందుతాయి అన్నారు. ఆధ్యా




త్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో దాతలు భాగస్వాములైన మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ నర్సి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నరసింహారావు, యూత్ మండల అధ్యక్షుడు పాషా, సర్పంచులు పురుషోత్తరావు, టిఆర్ఎస్ నాయకులు మిక్కినేని సతీష్, నల్లు ఉపేందర్ రెడ్డి, నవీల రామకోటి, పల్సు మాల్సూర్, కొడకొండ్ల వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కారింగుల శ్రీనివాస్ గౌడ్, గుండ్ల శీను, మేకల శ్రీనివాస్, భద్రయ్య, మేకల గురు కృష్ణ, వెంకట్ రెడ్డి, పెద్ద శేఖర్, మారగని సత్యం, మాధవ రెడ్డి, రామ చంద్ర, చంటి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించేలా చూడాలి

## జిల్లా విద్యా అధికారి అశోక్

*నూతనకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



తొలి మెట్టు లో భాగంగా ప్రతి విద్యార్థి కనీస చదవడం, రాయడంను నేర్చుకునే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు చూడాలని విద్యాశాఖ అధికారి కె అశోక్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం పరిధిలోని ఎర్ర పహాడ్, కొత్తగూడెం, తాళ్ల సింగారం , కొత్తగూడెం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎంను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అమలు చేస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. వారి వెంట మండల విద్యాశాఖ అధికారి రాముల నాయక్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# హమాలీల వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి బీర్ల

*ఆలేరు టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో సివిల్ సప్లయిస్ గోదాం హమాలీలతో కుదుర్చుకున్న వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. వేతన ఒప్పంద హామీని అమలు చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ పట్టణ , మండల కమిటీ అధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హమాలీ కార్మికులు ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభించడం శోచనీయమన్నారు. వేతన ఒప్పందం చేసుకుని నాలుగు నెలలు దాటినా అమలుపర్చడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా బస్తాకు రూ.26 చెల్లించాలని, బోనస్ సదుపాయాలను కల్పించాలన్నారు. హమాలీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం సమ్మెలో కూర్చున్న హమాలీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో . ఏఐటీయూసీ, జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కే.శ్రీనివాస్, పర్శ సత్య నారాయణ, ఒగ్గ వెంకటేశ్, గౌర సిద్ధులు, ముక్క విజయ్, దడిగె చంద్రయ్య, ఎగ్గిడి కుమార్, గజం వెంకటేష్, వెంకటయ్య, సంపత్ కుమార్, ఉప్పలయ్య, సంఘీభావం తెలిపిన నాయకులు ఎంపీటీసీ అరె ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిరిగిరి విద్యా సాగర్, కుళ్ళ నర్సింహులు, సిద్దులు, వట్టిపల్లి రాజు, అంగడి ఆంజనేయులు, పత్రె రమేష్, బంధ్రు జహంగీర్, కత్రె అజయ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడికి నివాళులు

*అర్వపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు కండే సైదులు ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుండ గాని సోమేశ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు యాదవ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుండె ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య

*పెన్‌పహాడ్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేస్తోందని జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో దేవుని ప్రేమ మందిరంలో ఐక్య క్రిస్మస్ సెలబ్రేషన్స్ సందర్భంగా తమ సొంత నిధులతో కేక్ కట్ చేసి 40 మంది పాస్టర్ల దంపతులకు శాలవాలతో సత్కరించి నూతన దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకగా దుస్తుల పంపిణీ, చర్చిల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి గుంతకండ్ల సునీత పుట్టినరోజు వేడుకల సందర్భంగా పాస్టర్లకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర భవిష్యత్తు కోసం మంత్రి కుటుంబం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దింగరి యుగేందర్, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పేరాల రాజరత్నం, ఉపాధ్యక్షులు పొడపంగి సునీల్ బాబు, జాన్ ప్రకాష్, మండలంలో వివిధ గ్రామాల పాస్టర్లు బొక్క ఏలియా రాజు, మామిడి ఎలీషా రాజు, ఇమ్మనుయేలు, రవి నాయక్, జీవరత్నం, యేసు రత్నం, సైదా నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులాలకు మతాలకు అతీతంగా బిఆర్ఎస్ పాలన

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

కులాలకు మతాలకు అతీతంగా పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఎస్ఐ సెంట్ మార్చి చర్చిలో నిర్వహించిన ప్రేమ విందు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలు కూడా పండుగ సంతోషంగా పండుగను జరుపుకోవాలని లక్ష్యంతో అన్ని మతాల పండుగలను ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి పండుగకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు.



దసరా. రంజాన్ క్రిస్టమస్ పండుగలకు ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేస్తుందని అదే సంస్కృతిని కొనసాగిస్తూ నేడు అన్ని మతాలకు సమానంగా ప్రతి పండుగకు నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అన్ని మతాల సమానత్వమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు విశ్వ మానవ కళ్యాణం కోసం యేసు క్రీస్తు చేసిన త్యాగంతో పాటు బోధనలు అనుసరణీయమన్నారు. ఈ మేరకు కేక్ కట్ చేశారు. ఈ మేరకు ప్రేమ విందు నిర్వహించిన అనంతరం క్రిస్టియన్ సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంప్రసాద్ ఎంపిటిసి సృజనా పరమేష్. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తో పాటు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు చేరిన సివిల్ సప్లై సమ్మె

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఆరో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా హమాలి యూనియన్ నాయకులు పల్లెపాక లక్ష్మయ్య మాట్లాడుతూ పెరిగిన రేట్ల జీవోను తక్షణ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీల రేట్ల పెరుగుదల జీవోను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి సివిల్ సప్లై కార్మికుల సమ్మెను విరమింపజేసి వారు న్యాయబద్ధంగా కోరుతున్న జీవోనువెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ఆరు రోజులుగా కార్మికులు నిరసనలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవోను తక్షణమే అమలు చేసి కార్మికుల జీవితాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రమేష్ బొంకూరి ఎల్లయ్య బంక్ బొంకూరి రమేష్ మల్లప్ప ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయికి ఎంపికైన కావ్య

**మోత్కూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీల్లో చక్కటి క్రీడా నైపుణ్యాన్ని కనబర్చి సీనియర్ బాలికల విభాగం నుండి ఆర్.కావ్య జాతీయ స్థాయి పోటీలను ఎంపికైనట్లు యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి నర్ర ప్రభాకర్, మోత్కూర్ మానస తెలిపారు. మంగళవారం మోత్కూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 25 వరకు జరుగు జాతీయస్థాయి పోటీలకు ఆర్.కావ్య ఎంపికైందని, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత్కూర్ యాదయ్య తెలిపారు. చక్కటి క్రీడా ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వెనుకబడిన తరగతుల కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎల్లయ్య, పిఈటి సునిత, షూటింగ్‌బాల్ అసోసియేషన్ మెంబర్స్ ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సురెన్స్

### చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**మోత్కూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

మున్సిపాలిటి పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన బద్దం సత్తిరెడ్డి గత కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. ఆయనకు భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రీయశీలక సభ్యత్వం ఉండడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పోస్టుమార్టం రిపోర్టును ఇన్సురెన్స్ విభాగానికి అందించి భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సురెన్స్ నుంచి వచ్చిన రూ.2 లక్షల చెక్కును తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం ఆమె సతీమణి బద్దం మంజూలకు అడ్డగూడూర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మోత్కూర్ పట్టణ బిఆర్ఎస్ అద్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**గుండాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అన్నారు. మంగళవారం ఆయన ప్రెస్‌క్లబ్ ఆవరణలో మండల పరిధిలోని విలేకర్లకు పోస్టల్ బీమా సౌకర్యం పత్రాలను అందజేశారు. మండల పరిధిలోని ప్రతీ జర్నలిస్టు బీమా చేసుకున్నందుకు కావాల్సిన ఆర్ధిక వనరులను సమకూరుస్తానని ఆయన అన్నారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణంలో తీర్చాల్సిన సమస్యల పరిష్కారానికి తన కోటా నుండి నిధులు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టు యూనియన్ గౌరవ సలహా సభ్యులు పురుగుల మల్లేశం, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ, జర్నలిస్టు సంఘం ప్రతినిధులు ఆవుల సురేందర్, దాసగాని చంద్రయ్య, బజ్జూరి నాగరాజు, పులి నర్సయ్య, గోపాల్‌దాస్ స్వామి, ఎండి.ఉస్మాన్, పురుగల మల్లేశం, జవాజ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అందని వైద్య ఆరోగ్య సేవలు

## అవస్తలపాలవుతున్న పల్లె ప్రజానికం పిహెచ్‌సి స్థాయిని పెంచాలని ఆందోళనకు సమాయత్తం

**గుండాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల ప్రజానికానికి సరియైన వసతులు లేక వైద్య ఆరోగ్య శాఖ సేవలు అందని ద్రాక్షలా మారాయి. వాస్తవంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నప్పుడు గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు వైద్య సేవల కేంద్రంగా గుర్తించింది. ఫలితంగా మండల ప్రజానికానికి మెరుగైన వైద్యసేవలు అందుతుండేవి, గత కొన్నేళ్లుగా గుండాల పిహెచ్‌సిలో 24 గంటల వైద్యసేవలు ఎత్తివేయడంతో స్థానిక ప్రజానికానికి కనీస వైద్య సేవలు పొందడానికి నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఒకవైపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాదారణ కాన్పులు ప్రోత్సహించడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాలు పెంచకపోతుండడంతో వైద్య ఆరోగ్య సేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. వాస్తవంగా పురిటి నొప్పులతో డెలివరీ కోసం గుండాల పిహెచ్‌సికి వెళ్లాలంటే సరియైన సిబ్బంది అందుకు సౌలభ్యమైన సౌకర్యం లేకపోవడంతో సుమారుగా 50 కిలోమీటర్ల పరిధి దాటాల్సిన దుస్తితి నెలకొంది. సకాలంలో వైద్య సేవలు అందక కొన్ని సందర్భాల్లో గర్భిణీ స్త్రీలు ప్రాణాలు కల్పోయిన సంఘటనలు ఉన్నాయి. వాస్తవంగా గుండాల మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 8062 కుటుంబాలు ఉన్నాయి. సుమారుగా 31,385 మంది జనాబా కలిగి ఉన్నప్పటికీ గుండాల పిహెచ్‌సి స్థాయిని పెంచకపోవడంతో రోగులకు సరియైన వైద్య సేవలు అందక పుస్తె, పోగుల తాకట్టు పెట్టి దొరికిన చోటల్లా అప్పుసప్పు చేసి జనగామ తిరుమలగిరి, నార్కట్‌పల్లి, భువనగిరి, సూర్యపేట, హైదరాబాద్, హన్మకొండ వంటి పట్టణాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రత్యేక దృష్టిసారిస్తున్నా జిల్లా కేంద్రానికి సుదీర ప్రాంతమైన గుండాల పిహెచ్‌సిని స్థాయి పెంచకపోతుండడంతో కనీస వసతులు కరువవుతున్నాయి. గుండాల వైద్య కేంద్రాని ్ని 50 పడకల ఆస్పత్రి స్థాయికి పెంచాలని ఇటీవల అఖిలపక్షాల నాయకులు, స్థానిక ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ దృష్టికి తీసుకుపోగా ఈ నెల 18న జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గుండాల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా పెంచాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. వాస్తవంగా గుండాల సమీపంలోగల మోత్కూర్, ఆత్మకూర్, మండలంలో సైతం కమ్యూనిటి హెల్ _త సెంటర్లు సైతం లేకపోవడంతో చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు సుమారుగా 50 కిలోమీట్ల దూరంలో గల భువనగిరి, జనగాం ఏరియా ఆస్పత్రిలో వైద్యసేవలు పొందాల్సిన దుస్తితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో కుక్కకాటు, పాముకాటు




మందులు సైతం లభించని పరిస్థితులు లేకపోలేదు. షుగరు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్, క్షయ, కుష్టివ్యాది చికిత్స నిమిత్తం వెళ్లాలంటే హైదరాబాద్‌లోని గాంధి, ఉస్మానియ, నిమ్స్ వంటి ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మండలంలో ముఖ్యమంత్రి సలహాదారులుగా విధులు నిర్వహిస్తున్న సుద్దాల సుధాకర్‌తేజ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో స్టాండింగ్ కమిటి సభ్యులుగా జిల్లా కోఆప్షన్ సభ్యులు ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకుని గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిస్థాయికి పెంచాలని మండల ప్రజానికం కోరుతున్నారు. మండల పరిషత్‌లో ఇటీవల ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన తీర్మాణం గుండాల మండల ప్రజానికానికి మెరుగైన వైద్యసేవలు అందేలా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సహకారంతో సమస్యను రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకుపోయి గుండాల పిహెచ్‌సిని 50 పడకల ఆస్పత్రికి పెంచేలా కృషి చేస్తామని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జెడ్పిటిసి కోలుకొండ లక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంచేందుకు అఖిలపక్షంగా ఏర్పడి ప్రత్యేక ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నారు.

## అత్యవసర చికిత్సకు అంబులెన్స్ వారధి :ఎంపిపి

**బొమ్మలరామారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



అత్యవసర చికిత్సకు అంబులెన్స్ వారధిగా పనిచేస్తు ందని ఎంపిపి చిమ్ముల సుదీర్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి నిధుల నుండి మంజూరైన ఉచిత అంబులెన్స్‌ను మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు అత్యవసర చికిత్సలకు, గర్భిణీల ప్రసవానికి చికిత్స చేయడానికి అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంబులెన్స్ నిర్వహణకు ఎంపిటిసిలు మరియు సర్పంచ్‌లు రెండు నెలల వేతనాన్ని, సహకార సంఘం ఛైర్మన్ ఆరు నెలల వేతనాన్ని, సింగిల్‌విండో డైరెక్టర్ కొండూరు అంజనేయులు రూ.10 వేల సహాయాన్ని అందించారని అన్నారు. ఎవరైనా దాతలు ఉంటే అంబులెన్స్ నిర్వహణకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ పద్మసుందరి, సహకార సంఘం ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేశ్ గౌడ్, భువనగిరి మార్కెట్ వైస్ ఛైర్మన్ కుశంగల సత్యనారాయణ, వైస్ ఎంపిపి గొడుగు శోభ చంద్రమౌళి, సర్పంచ్‌లు పూడూరి నవీన్‌గౌడ్, సర్పంచ్ గూడూరు నవీన్ గౌడ్, ఉపసర ్పంచ్ జూపల్లి భరత్, నాయకులు కట్టా శ్రీకాంత్ గౌడ్, బోనంకూర మల్లేశ్, మైలారం రామకృష్ణ, డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు రివ్యూ సమావేశం

**వలిగొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**




వలిగొండ మరియు రామన్నపేట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలకు, ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు నర్సరీ గ్రామీణ క్రీడా ప్రాంగణం లేబర్ రిపోర్ట్ పైన కలెక్టర్ పమేల సత్పతి రివ్యూ తీసుకున్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీ పైన శ్రద్ధ పెట్టి అందమైన నర్సరీలా పెంచాలని తగిన సూచనలు ఇచ్చారు. ప్రతీ శుక్రవారం అన్ని ప్లాంటేషన్ ప్రవేశాలను ట్యాంకర్లతో నీళ్లు పోసి మొక్కలను బతికించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఉపెందర్‌రెడ్డి, డిఎల్‌పిఓ సాదన, ఏపిడి శ్యామల, వలిగొండ ఎంపిడిఓ గీతారెడ్డి, రామన్నపేట ఎంపిడిఓ జలెందర్‌రెడ్డి, ఏపిఓ పరుశురాం, వెంకన్న, ఈసి విక్రం, ఎంపిఓ కేదరీశ్వర్, పిఆర్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పెద్ద చెరువు నందు 100 శాతం సబ్సిడీతో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను ఆయన వదిలిన సందర్భంగా మాట్లాడుతూ కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లలో ఉచిత చేప పిల్లలను వదులుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కోటి ఉచిత చేప పిల్లలను వదలనున్నట్లు ఆయన తెలిపారు. పెరిగిన చేపలను అమ్ముకునేందుకు సబ్సిడీపై లగేజీ ఆటోలు, మోపెడ్ బైక్‌లు, పరికరాలు కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విధంగా వంద శాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన స్పష్టం చేశారు. చేపల పెంపకం కోసం సీడ్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీతో చెరువులు, కుంటల్లో వదిలేందుకు ప్రభుత ్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతుబంధు, రైతు బీమా దేశానికి ఆదర్శమన్నారు. అభివృద్ధిలో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, డిసిసిబి డైరెకర్ వీరస్వామి, చందు నాగేశ్వరరావు, మైసా రమేష్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, ఖాజా మొహినుద్దీన్, మదార్, సాదిక్, బ్రహ్మం, కందుల చంద్రశేఖర్, వంటిపులి రమా శ్రీనివాస్, అపర్ణ వెంకట్, కమదన చందర్‌రావు, మర్రి సంతోష్, బత్తుల ఉపేందర్, గంధం పాండు, కంటు నాగార్జున, మత్స్యసహకార సంఘం సభ్యులు, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

*కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోదాడ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజు మాదిగ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని నమ్మించి ద్రోహం చేసిన బిజెపితో తాడోపేడో తేల్చుకోవడానికి యావత్ మాదిగ జాతిత సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా బిజెపి నేతలు గ్రామాల్లోకి వస్తే అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరిస్తూ ఎస్సీ వర్గీకరణ చేయకుండా దూరం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వద్దేపల్లి కోటేష్ మాదిగ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి ఆంజనేయులు, బాణోతు బాబునాయక్, బొడ్డు కుటుంబరావు, పిడమర్తి వెంకట్రావ్, జలంధర్, భగత్, ఏపూరి సత్యరాజు, పాషా, వంగూరి శ్రీను, వద్దేపల్లి రామకృష్ణ, సిద్దెల శ్రీను, పందిటి నవీన్‌కుమార్, మల్లెపంగు సూరి, చేకూరి కృష్ణ, పులి నాగేశ్వరరావు, నూకపంగు గురవయ్య, చామకూరి మధు, మీరకంటి అంజి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిద్దిడమే లక్ష్యంగా పనిచేస్తా

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*

ఎన్ని అడ్డంకులు సృష్టించినా పట్టణాన్ని అభివృద్ధిలో అగ్రస్థానాన నిలుపుతానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీపురంలో గల రెండవ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ. 20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీలో కొందరు అధికారులు, వార్డు కౌన్సిలర్లు సహకరించకున్నప్పటికీ, ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపునేని పద్మ నాగేశ్వరరావు, బాణోతు రమణానాయక్, కైలాస్వామినాయక్, నాయకులు బషీర్, సాదిక్, గురునాధం, చందే, నాగులు, మీరా, రమేష్, ఉమర్, జానీబాబా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*

అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కూచిపూడి తండాలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించడంతో ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక సేవలో ఉండడంతో పాటు నైతిక విలువలతో పాటు సమాజ శ్రేయస్సు పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మాలధారులు దీక్షలు విజయవంతం కావాలన్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎంపిపి కవితారెడ్డి, నాయకులు వెంపటి మధుసూదన్, సర్పంచ్ సైదా, మాజీ సర్పంచ్ బాబూరావు, సుఖ్య, లక్ష్మణ్, బాలాజి, సాగర్, లవకుశ, బాలు పాల్గొన్నారు.



## రుక్సానాకు బంగారు పతకం

*చండూరు,20డిసెంబర్,(ప్రభాతవార్త):*




నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంజి యూనివర్సిటీలో నల్లగొండ జిల్లా అండర్ 16 అథ్లెటిక్స్ సెలక్షన్‌లో చండూరుకు చెందిన రుక్సానా 600మీటర్ల పరుగుపందెంలో బంగారు పథకం, ప్రశంసా పత్రం అందుకుంది. ఈ సందర్భంగా రుక్సానా మాట్లాడుతూ గోల్డ్‌మెడల్ సాధించినందుకు ఆనందంగాఉందని, తన తండ్రి అక్బర్ ప్రోత్సాహంతో గోల్డ్ మెడల్ సాధించానని,వ్యాయామ శిక్షణ ఉపాధ్యాయుడు సాయిరాం ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నానని తెలిపారు.భవిష్యత్తులో పరుగుపందెం ఈ వెంట్‌లో మన దేశానికి బంగారు పతకం సాధించడమే తన లక్ష్యం అని పేర్కొన్నారు

## బాలల హక్కులను పరిరక్షించాలి

*చండూరు,20డిసెంబర్,(ప్రభాతవార్త):*

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపిడివో యాకూబ్ నాయక్ అన్నారు. మంగళవారం చండూరు మండలంలోని కొండాపురంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ , గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ 4ఏళ్ల లోపు చిన్నారులను పనుల్లో పెట్టుకోవద్దని , చిన్నారులను పనుల్లో భాగస్వాములను చేయవద్దని అన్నారు. అదేవిదంగా 18ఏళ్లలోపు ఆడపిల్లలకు పెళ్లి చేయడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో స్వరూపరాణి, సర్పంచ్ బరిగెల యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు అవ్వారు నాగమణి, బరిగెల రమణ, ఏఎన్ఎం మంజుల గ్రామస్తులు ఐతగోని వెంకన్న, పాలెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకురాలు మృతి

*మునగాల, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు తోకల లక్ష్మమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆకుపాములు గ్రామపంచాయితీలో మూడు పర్యాయాలు సిపిఎం పార్టీ తరఫున వార్డు సభ్యురాలుగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. గ్రామాభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి గుండు కరుణాకర్, వేమూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ అల్లి పద్మ, చిన్నరామయ్య, బారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నిధుల వినియోగంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన

*నడిగూడెం, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)*



పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ పద్దతిపై స్థానికంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. నడిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడారు. పాఠశాలలకు ఖర్చు చేసే నిధులన్నీ పిఎఫ్ఎంఎస్ ద్వారానే ఖర్చు చేయాలని, చేసిన ఖర్చులను ఆన్‌లైన్‌లో చూపించాలని పేర్కొన్నారు. ఈ విధానంపై ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులన్నీ క్రమపద్దతిలో ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, సిహెచ్. భిక్షం, శ్రీనివాసరావు, ఉపేందర్‌రావు, రమేష్, సైదులు, రెహ్మాన్, సుజాత, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్ పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర పర్యటన

*నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా మంగళవారం స్థానికంగా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వాసికర్ల శేషుకుమార్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు, గైడ్ టీచర్లు వరి పొలంలో నాట్లు వేశారు. అనంతరం వ్యవసాయ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఆగ్రోస్ వ్యవసాయం గురించి వివరించారు. వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, టీచర్లు వేణుగోపాల్, అశోక్‌గౌడ్, అక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి జాతీయ సభ్యులుగా మేకల శ్రీనివాసరావు ఎన్నిక

*కోదాడ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులుగా పట్టణానికి చెందిన మేకల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని అల్లపూజ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 42వ జాతీయ మహాసభల్లో ఆయనను నియమించినట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుండి మొదలైన తన రాజకీయ ప్రస్తావన జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కిట్స్‌లో క్యాంపస్ నియామకాలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం టాస్క్ , అన్‌స్కూల్ కంపెనీ ఆధ్వర్య ంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ



ప్రాంగణ ఎంపికలకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఇతర కళాశాలల నుండి 320 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 12 మంది విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ నాగార్జునరావులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపీవో అజాజ్, స్రవంతి, జనార్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

*కోదాడ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దున్నపోతుల శ్రీను బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, నాయమకలు వెంపటి మధుసూదన్, షేక్ మదార్, సత్యనారాయణ, పున్నయ్య, పాషా, చంటి తదితరులు పాల్గొన్నారు.

# 22వ రోజుకు చేరుకున్న తిమ్మాపురం ప్రజల ధర్నా

*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



బస్వాపూర్ ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం గ్రామస్తుల న్యాయమైన కోరికలు తీర్చాలని జేఏసి నాయకులు వల్దాస్ రాజ్ కాళభైరవ పేర్కొన్నారు. గత 22 రోజులుగా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వాలని, నూతన గ్రామం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో తిమ్మాపురం ఎంపిటిసి నిరసన

*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



స్థానిక మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మంగళవారం ఎంపిటిసి ఉడుత శారధ అంజనేయులు పాల్గొని గ్రామ సమస్యల గురించి మండల సమావేశంలో నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్వపురం రిజర్వాయర్‌లో ముంపుకు గురవుతున్న గ్రామం గురించి అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడంలేదని మొత్తం భూముల నష్టపరిహారం ఇంతవరకు చెల్లించలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని కూడా అందరికీ చెల్లిస్తామని సర్వే చేసి కొందరికి మాత్రమే చెల్ల్లించి అధికారులు చేతులు దులుపుకున్నారని ఇప్పుడు అడిగితే ప్రభుత్వం నుండి బడ్జెట్ వచ్చాక చెల్లిస్తామని అధికారులు అంటున్నారని తెలిపారు. గత 22 రోజులుగా గ్రామం మొత్తం రిలే నిరాహార దీక్షలు, వంటావార్పు చేస్తున్నా ప్రభుత్వ అధికారులకు చలనం లేదని తెలిపారు. తమ భూములకు వెంటనే మొత్తం నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వం మాకు కేటాయించే ఫ్లాట్లలో ఇండ్లు నిరి ్మంచుకోవడానికి అయ్యే ఖరు ్చ ప్రభుత్వమే భరించాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వర్తింజేయాలని, బతుకుదెరువు కోసం ఊరు విడిచి వెళ్లిన వారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభుత్వానికి నివేదిస్తానని పేర్కొనడంతో నిరసనను విరమించారు.

# ఘనంగా అయ్యప్ప పల్లివేట

*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



స్థానిక హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం పల్లివేట ఉత్సవం చంద్రమౌళి గురుస్వామి ఆశిస్సులతో అయ్యప్ప సేవారత్న వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్పస్వామికి నవాభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ విగ్రహం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య ప్రజా శ్రేయస్సు నిమిత్తం స్వామివారిని అప్పగించగా, దేవాలయ చైర్మన్ బెలిదే వెంకటేశ్ ఉత్సవ విగ్రహాన్ని ఇవ్వగా యాదాద్రి రైస్‌మిల్ ఆవరణలో పుంగావనం ఏర్పాటు చేశారు. అందులో స్వామివారు వేటకు వెళ్లి పులులు, జింకలను వేటాడి ఆలయ ప్రాంగణం చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు పెద్దఎత్తున మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు నూనె వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, ట్రెజరర్స్ శ్యాంకటాని, మాజి చైర్మన్ ఐత రాములు, మంచాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చామ రవీందర్, చింత రవి, మంచుకొండ వినోద్‌కుమార్, చీకటిమల్ల రాములు, ఉపేష్, ఎంకోజి, అల్లె నరేష్, సుధాకర్ గౌడ్, విశ్వరూప గురుస్వామి, రాజాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# నమాత్‌పల్లిలో ఉచిత వైద్య శిభిరం



*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య చేతులమీదుగా ఉచిత వైద్య శిభిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావ్య, దివ్యజ్యోతిల ఆధ్వర్యంలో 125 మందికి పరీక్షలు నిర్వహించగా కొంతమందిని మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి సిఫారసు చేశారు. అక్కడ అన్నిరకాల ఎక్స్‌రేలు, రక్తపరీక్షలు, తెమడ పరీక్షలు, మూత్ర పరీక్షలు డాక్టర్స్ సలహామేరకు సిటీబ్రేయిన్, నడుము, మోకాళ్లకు ఎంఆర్ఐ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందన్నారు. వీరికి ఉచితంగా వైద్యం అందించి ఉచిత బోజనం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత చికిత్స అనంతరం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి గ్రామాల్లో దింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆర్గనైజింగ్ ఆఫీసర్ వెంకట్, ఎంపిటిసి మట్ట పారిజాత శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లు మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ తరపున అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు, విద్యార్థులకు చేయుతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం




అధ ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి.ఇలియాస్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్ గౌడ్, ముచ్చాల మనోజ్‌కుమార్, కాకునూరి మహేందర్, బద్దం వాసుదేవరెడ్డి, దర్గాయి దేవేందర్, సాల్వేరు ఉపెందర్, సల్మాన్, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నియామకాలపై మెమోరాండం

భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

పోలీస్ నియామకాలపై మంగళవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ ఆద్వర్యంలో పట్టణ సిఐకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏడు మల్టిపుల్ ప్రశ్నలకు సంబందించి హైకోర్టు ఉత్తర్వులను జారీచేయాలి. 9 ప్రశ్నలు కానిస్టేబుల్స్, 7 ప్రశ్నలకు ఎస్సై సంబందించి తప్పు ప్రశ్నలకు మార్కులు కలపాలి. లాంగ్‌జంప్‌కు సంబందించి పురుషులకు నాలుగు మీటర్ల నుండి 3.8 మీటర్ల వరకు మహిళలు 2.5 మీటర్ల నుండి 2.2 మీటర్ల వరకు పాతపద్దతిని తీసుకురావాలి. షాట్‌పుట్‌కు సంబందించి పురుషులకు ఆరు మీటర్ల నుండి 5.6 మీటర్లకు, మహిళలకు 4 మీటర్ల నుండి 3.75 మీటర్లకు కుదిస్తూ పాత పద్దతిలోనే తీసుకురావాలి. 1600 మీటర్ల రన్నింగ్ అనంతరం రెండు గంటలు లేదా ఒకరోజు సమయం ఇచ్చి లాంగ్‌జంప్ లేదా షాట్‌పుట్ నిర్వహించాలి. ఈవెంట్స్‌కు సంబందించి ఇంతకుమందు నోటిఫికేషన్‌లో ఫిజికల్ ఫిట్‌నెస్‌కు సంబందంలోని పోస్టు అయిన కమ్యూనికేషన్స్, ఫైర్‌మెన్, సివిల్, ఆప్కార్, జైల్ వార్డెన్ విభాగాల్లో బెస్ట్ ఆఫ్ 2 ఈవెంట్స్‌ను అమలు చేయాలని, లాంగ్ జంప్‌లో ఆన్ ది లైన్ జంప్ కూడా అనుమతించాలన్నారు. ఎత్తుకు సంబందించి డిజిటల్ విదానాన్ని తీసివేసి పాత పద్దతినే తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల సాయికిరణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎలిమినేటి సురేష్, పుట్ట గిరీష్, ఎనగండ్ల సుధాకర్, ఎల్లంకి పూజిత, బద్దం



వాసుదేవరెడ్డి, మంగ కిరణ్, కాకునూరి మహేందర్, రుస్తాపురం ఎంపిటిసి దానవత్ మోహన్ బాబునాయక్, బత్తిని వరుణ్‌గౌడ్, అవేజ్ చిస్తీ, కొల్లూరి రాజు, దయ్యాల శ్రీశైలం, సాల్వేరు ఉపెందర్, దర్గాయి దేవేందర్, క్యాసగల్ల చందు తదిరతులు పాల్గొన్నారు.

---

## మిగులు భూములు పేదలకు పంచాలి

భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మిగులు భూములు పేదలకు పంచాలంటూ భారత కమ్యూనిస్టు భువనగిరి మండల, పట్టణ శాఖ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా జాప్యం చేస్తున్నారని భువనగిరి పురపాలక సంఘం 11వ వార్డు బొమ్మాయిపల్లిలో ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఇంటి నివేష స్థలాలు, డబుల్ బెడ్ రూంలు అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలలు ప్రాంతీయ రహదారి కోసం రాయగిరిలో భూములు కోల్పోతున్న ఆందోళన విషయంలో పరిష్కారం చేయాలని భువనగిరి ప్రాంతంలో వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న టోల్‌గేట్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్‌కాలనీ, రైల్వేగేట్ సమస్యను పరిష్కరించాలని బైపాస్ రోడ్డులోని చందుపట్లకు వెళ్లే రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మించాలని బిఎన్ తిమ్మాపురం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా



సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సభిత, మండల సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, చింతల మల్లేశం, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, కురం పోశాలు, ఇన్సాఫ్ జిల్లా నాయకులు షరూఫుద్దిన్, బద్దం వెంకట్‌రెడ్డి, దాసరి మారయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వస్తువుల అభిలాష్, ఉప్పుల శాంతికుమార్, చిక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

అడ్డగూడూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్దిని చూసి పలు రాజకీయ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో అడ్డగూడూర్ మండలం నుండి బారీగా వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు, క్రిస్మస్ దుస్తువుల పంపిణీ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పాల్గొని లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని గట్టుసింగారం గ్రామంలో ఉపసర్పంచ్ ఏనుగుతల ఎల్లయ్య, నాగరాజు ఆద్వర్యంలో సుమారు 70 మంది కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తూ గులాబి కండువా కప్పి ఎమ్మెల్యే వారిని స్వాగతించారు. ఇరు కార్యక్రమాల్లో ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజి ఏఎంసి చైర్మన్



మహేందర్‌నాద్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మేగారెడ్డి, అడ్డగూడూర్ సర్పంచ్ బాలెంల శ్రీవేణి, గట్టుసింగారం సర్పంచ్ మద్ది సత్తయ్య, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, శ్రీరాముల అయోధ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

---

# దళితులందరికీ ఒకేసారి దళితబంధు ఇవ్వాలి

మోత్కూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని దళితులందరికీ ఒకేసారి దళితబంధు ఇవ్వాలని సిపిఐ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మోత్కూర్ మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ ఆద్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం హామియిచ్చిన దళితబంధు పథకాన్ని దళితులందరికీ ఒకేసారి ఇవ్వాలని, అలాగే డబుల్‌బెండ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో ఇల్లు నిర్మించుకునే వారికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కేంద్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టుకుని నిత్యవసర సరుకులు, వంటగ్యాస్, డిజిల్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేశం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సింహ, చేతరాజు సత్తయ్య, కొల్లూరు మల్లయ్య, వల్లపు అంతయ్య, దొండ ఎల్లయ్య, దొండ రాములు, జంగ నర్సయ్య, మొగుళ్ల



తిరుపతిరెడ్డి, ఉప్పలయ్య, తాడూరు లక్ష్మినర్సయ్య, యాదగిరి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, లక్ష్మణ్‌రెడ్డి, బోయిని కొమురయ్య, బుషిపాక నాగరాజు, ఎండి.అబ్బాస్ అలీ, పురుగుల మారయ్య, బుర్ర శివ, మల్లేశ్, పురుగుల రమేష్, పురుగుల పరుశరాములు, మంగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

---

## బిజెపి ఆజింపేట గ్రామశాఖ ఎన్నిక

అడ్డగూడూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు ఖడియం సోమన్న, నియోజకవర్గ కన్వీనర్ కురాకుల ఎంకన్న ఆద్వర్యంలో మండలంలోని ఆజింపేట గ్రామ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. అధ్యక్షులుగా పండుగ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కన్నెబోయిన లింగయ్య, బీమగాని శ్రీహరి, ప్రధాన కార్యదర్శి సర్దాల శ్రీహరి, కార్యదర్శులు ఇటికాల ప్రశాంత్, కన్నెబోయిన జ్యోతి, మిగతా కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరే ంద్రమోడి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కార్యకర్తలు ఆకర్శితులై తెరాస పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని మండల అధ్యక్షులు ఖడియం సోమన్న అన్నారు. పార్టీలో పనిచేస్తున్న వారందరికీ బరోసా కల్పించారు.

## ఉత్తమ సేవా అవార్డుకు చేనేత కార్మికుల సన్మానం

మోత్కూర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



ఉత్తమ సేవా అవార్డు గ్రహీత రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డిని చేనేత సహకార సంఘం ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కరోనా కాలంలో అందించిన సేవలు ఎంతో అభినందనీయమని, ఆపదలో ఉన్నవారికి రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన శిభిరాలు నిర్వహించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఘనత డాక్టర్ జి.లక్ష్మినర్సింహకే దక్కుతుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర గవర్నర్ ఉత్తమ సేవా అవార్డు ఇవ్వడం సంతోషకరమని మునుముందు మరెన్నో సేవలను ప్రజలకు అందించాలని ఆయన కోరారు. చేనేత నాయకులు పసునూరి యాదయ్య, పసునూరి రమేష్, కాటి కరుణాకర్, పసునూరి నారాయణ, పసునూరి సంజీవ, కస్తూరి సంజీవ పాల్గొన్నారు

## రుణమాఫి చేయాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా

గుండాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

ఏకకాలంలో రుణమాఫి నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో మంగళవారం



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ హరిశ్చంద్ర మాట్లాడుతూ రుణమాఫి పథకాన్ని అమలు చేస్తామని నాలుగేళ్లు గడిచిపోతున్నా మొక్కుబడిగా కొంతమంది రైతుల ఖాతాల్లో జమచేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని ఆయన ఆరోపించారు. రైతుబంధు నిధులను పంట రుణాల వసూళ్లో జమ చేసుకోకుండా ప్రభుత్వం బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేయాలని, అర్హులైనవారికి దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రాంచంద్రయ్య, నాయకులు వి.శ్రీశైలం, ఎస్.బిక్షమయ్య, ఏ.పాండరి, ఏ.కృష్ణహరి, వి.సత్యనారాయణ, చంద్రయ్య, ఉప్పుల కొమురయ్య, జి.వెంకన్న, బిక్షపతి, పులి నర్సయ్య పాల్గొన్నారు.

# టిడిపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

నల్లగొండ అర్బన్,20,డిసెంబర్,(ప్రభాతవార్త):

నేడు ఖమ్మంలో జరిగే తెలుగుదేశం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకునూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం సభకు హైద్రాబాద్ నుంచి వెళుతున్న పార్టీ అధినేత చంద్రబాబునాయకుడుకు చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు మరిచిపోలేదన్నారు. తెలంగాణలో పార్టీ పున:నిర్మాణం చేస్తూ 2023ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బొంత రమేష్, నల్లగొండ మండల



పార్టీ అధ్యక్షులు పాలడుగు నాగార్జున,పట్టణ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టిఎల్ఎం మేళా

తిప్పర్తి,20,డిసెంబర్, (ప్రభాతవార్త):

తిప్పర్తి మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులచే తయారు చేయబడిన టిఎల్ఎం సామాగ్రిని ప్రదర్శిస్తూ టిఎల్ఎం మేళా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బిల్లారం భిక్షపతి, మండల విద్యాధికారి కె. అరుంధతి , జిల్లా సెక్టోరల్ అధికారులు రామచంద్రయ్య, వీరయ్యలు ప్రారంభించారు. మండలంలోని 40పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులలో విద్యార్థులకు అభ్యసనలో ఉపయోగపడేవిధంగా అనేకరకాలైన బోధనా సామగ్రిని తయారు చేసి ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుందని అధికారులు పేర్కొన్నారు. బోధనా సామగ్రి అద్భుతంగా



తయారుచేసిన ఉపాధ్యాయులను డిఇవో అభినందించారు. ఈ సందర్భంగా మేళాను స్థానికపాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుశీల, అరుణశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, వెంకటమ్మ, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటి పోస్టర్ ఆవిష్కరణ

నకిరేకల్,20డిసెంబర్,(ప్రభాతవార్త):

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బాలల పరిరక్షణ కమిటి కరదీపిక,పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీలలో విసిపిసి సభ్యులందరూ ఈ కరదీపికను ఉపయోగించుకుని బాలల పరిరక్షణ,అభివృద్ధి వ్యవస్థను పటిష్టపరచాలని అన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ కమిటిలు చేయాల్సిన పనులు, బాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమిటి సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణి: పట్టణానికి



చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు.

## యాసంగి పంటల నమోదు

చండూరు,20డిసెంబర్,(ప్రభాతవార్త):

మంగళవారం చండూరు మండలం కొమ్ముదాని గూడెం రెవెన్యూ గ్రామంలో యాసంగి పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ వరి పంట నర్సరీ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యాసంగి సీజన్‌లో ఏపంట వేసినా వాటి వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇచ్చి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంటల నమోదు ప్రక్రియలో భాగంగా 20 సర్వేనెంబర్లను యాప్‌లో నమోదు చేశారు. నర్సరీలలో కాండం తొలిచే పురుగు గుడ్లను వరి ఆకు కొనల భాగంలో పెడుతుందని ,వరి పంట నారు పీకినతరువాత ,నారు వేసే ముందు వరినారు ఆకుల కొనలను తుంచి నాటు వేసుకోవాలని సూచించారు. తద్వారా పురుగు గుడ్లను ప్రధాన పొలంలోకి వ్యాప్తిని నిరోధించవచ్చని, తక్కువ ఖర్చుతో సమస్యను తొలగించుకోవచ్చని తెలిపారు. పిఎం కిసాన్ ఈ కెవైసిచేయించుకోని రైతులు తొందరగా చేయించుకోవాలని, లేనిఎడల తరువాత విడదులలో పడే పిఎం కిసాన్ డబ్బులురావని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, సరికొండ సైదులు, శ్రావణ్ కమార్,ఇతర రైతులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మునగాల, డిసెంబర్ 20 (ప్రభాతవార్త)

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోవద్దని ఎస్ఐ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అవకాశాలు కల్పించి ప్రతి పథకం అందించే విధంగా కృషి చేస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూడాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల లక్ష్మణ్, కాటి నాగరాజు, మేడిపల్లి వేణు, కుందమళ్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, నాగార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కల్తీ మద్యం తయారీ
# అనకొండలను పట్టుకోవాలి

నల్లగొండ అర్బన్,20,డిసెంబర్,(ప్రభాతవార్త):

కల్తీమద్యం తయారీ లాంటి అనకొండలనే వదిలేసి వానపాములను పడుతున్నరాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ వైఖరి మారాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట స్వామి కోరారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీమద్యం రాష్ట్రంలో , నల్లగొ ండ జిల్లాలో ఏరులై పారుతున్నా,రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ కల్తీ మద్యం తయారీ కేంద్రాలను పట్టుకోకుండా వ్యక్తులు అమ్ముతున్నారని అక్కడక్కడ కల్తీ మద్యాన్ని పట్టుకుని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. టాస్క్‌ఫోర్స్ దాడులు హాస్యాస్పదంగా ఉన్నాయని , హాలియా, సూర్యాపేటలో ఐబి, ఇతర లేబుల్ కల్తీ మద్యాన్ని పట్టుకుని నామమాత్రంగా కేసులు పెట్టారని విమర్శించారు. ప్రజలు కల్తీ వార్తలను అందిస్తే , స్థానిక ఎక్సైజ్ శాఖ లీకులవల్ల లైసెన్స్‌దారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. టాస్క్‌ఫోర్స్ వారు ప్రధాన ఆదాయ వనరులైన బెల్టుషాపులను కట్టడి చేయాలని ఆయన కోరారు.

## మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు
## పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి



నకిరేకల్,20డిసెంబర్,(ప్రభాతవార్త):

నకిరేకల్ పట్టణంలోని కాలంవారికుంట చెరువు మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణపనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కి వీడియోకాల్ ద్వారా జరుగుతున్న పనులను చూపించారు. మొత్తం 4.92 కోట్ల నిధులు కేటాయించి , మొదటివిడత 75లక్షల రూపాయలుమంజూరు చేసిన నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. ఉగాదివరకు పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణి**



నకిరేకల్,20డిసెంబర్,(ప్రభాతవార్త):

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు ,బ్రెడ్ పంపిణీచేశారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 11వ వర్ధంతిసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్,పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండల అధ్యక్షుడు ముద్దం విజయ్, సీనియర్ నాయకులు ఎండి. యూసుఫ్, నకిరేకల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్‌మజీద్, పొట్టబత్తుల నగేష్,నర్సింహ, వరికుప్పలముత్తయ్య, పశుపతి, యూత్ నాయకులు చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్, మహేష్, చెరుపల్లి సైదులు,వంటెపాక సతీష్, రమాకాంత్, నాగరాజు, రవి, వెంకటేష్,శ్రవణ్, పందిరి సతీష్,మాచర్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ కంపెనీల కాలుష్య నివారణకై కలెక్టర్‌కు వినతి

భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

టిఆర్ఎస్‌వి యువజన విభాగం అధ్యక్షులు చిలువేరు శేఖర్ ఆద్వర్యంలో కెమికల్ కంపెనీ కాలుష్య నివారణకై బీమనపల్లి గ్రామ ప్రజలు మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. దొతిగూడెం, నారాయణగిరిలోగల కెమికల్ కంపెనీ నుండి గత మూడు నెలలుగా ప్రతీరోజు సాయంత్రం 6 గంటలకు దురస్వాసన రావడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలోని వృద్దులు, చిన్నపిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా కంపెనీల కాలుష్య నివారణకై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. గతంలో కంపెనీ యాజమాన్యాలకు ప్రత్యక్షంగా చెప్పినా అధికారులు, కంపనీల యాజమన్యం కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే కాలుష్యకారక కంపెనీలపై చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.కృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వార్డులపై నిర్లక్ష్యం చూపుతున్న ఎమ్మెల్యే..

### సమస్యలు పరిష్కరించాలని పోస్ట్‌కార్డు ఉద్యమం
### పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం 7వ వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి వార్డు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డితో కలిసి వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లకు పోస్టుకార్డులు రాసి పంపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంగ్రెస్ వార్డుల అభివృద్ధిలో వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. వార్డులో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, లోఓల్టేజి, స్తంభాల కొరతతో వార్డు ప్రజలు ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. పట్టణంలో రోడ్లన్నీ



నిర్మించకపోతే ఓట్లు అడుగను అన్న ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ వార్డులపై అలసత్వం చూపకుండా అభివృద్ది చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్, వార్డు ఇంచార్జ శ్రీను, శేఖర్ తదితరులు

# అక్రమణానికి గురైన ప్రభుత్వ భూములు సివిల్‌సప్లయ్ గోదాములు

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి,

మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలో ప్రభుత్వ భూములు, సివిల్‌సప్లయ్ గోదాములను టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అరోపించారు. 7వ వార్డు బాపూజీనగర్లో అక్రమణానికి గురైన సివిల్‌సప్లయ్ గోదాములకు సంబంధించిన ప్రభుత్వ భూములను మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి , వార్డు కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మిలు స్థానికులతో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సివిల్ సప్లయ్ భూములను టిఅర్ఎస్ నాయకులు వదిలిపెట్టడం లేదని, 7వ వార్డులో సివిల్‌సప్లయ్ గోదాం అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలానికి తప్పుడు కాగితాలు సృష్టించి గోదాములు నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ గోదాములు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అరోపించారు. ఇందిమ్మకాలనీలో ఖాళీగా ఉన్న ఏ స్థలాన్ని టిఅర్ఎస్ నాయకులు వదిలిపెట్టకుండా కబ్జా చేస్తున్నారని, అదే విధంగా ఇందిరమ్మకాలనీలో ప్లాట్లు వచ్చినవాళ్లు అందుబాటులో లేకుంటే వెంటనే అ ప్లాంట్లపై తప్పుడు కాగితాలను సృష్టించి వాటిని అమ్మడానికి పెడుతున్నారని, ఇవన్నీ కూడా అధికారుల సహకారంతోనే జరుగుతాయన్నారు. అన్యాక్రాంతమవుతున్న భూములలను అన్నింటికి కూడా సమాచారం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని టిఅర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులకు అధికారులు అండగా ఉండి



ప్రభుత్వ భూములను కబ్బా చేయడానికి సలహాలు, సూచనలు ఇస్తున్నటువంటి అధికారులకు త్వరలోనే చరమగీతం పాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్ల కొమ్మన నాగలక్ష్మి, దేశి శేఖర్‌రెడ్డి , రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ శ్రీను, పాతూరి ప్రసాద్, పాతూరి శరత్,అంబటి వెంకటకృష్ణ, కోడిరెక్క ఇంద్రకుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌నాయక్‌కు సన్మానం

త్రిపురారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా వరసగా రెండోసారి ఎంపికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో అయనకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు రమావత్ చంటినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే సామాజిక న్యాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, రవి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వ ధ్యేయం

త్రిపురారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

నేరుగా రైతులకు సేవలందించే సహకార వ్యవస్థ పటిష్టతే ప్రభుత్వ ధ్యేయమని డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్ అన్నారు. మంగళవారం స్థానికంగా అయన మాట్లాడుతూ సహకార సంఘాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని, అందులో భాగంగానే సంఘాల్లో పనిచేసే సిబ్బందికి హెచ్‌అర్ పాలసీ అమలు చేయడంతో పాటు ప్రతి ఐదేళ్లకొకసారి బదిలీలు చేపట్టనుందన్నారు. సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బంది ఏళ్లతరబడి ఒకే చోట పనిచేయడంతో అక్రమాలకు అస్కారం ఉండడంతో పాటు తన అనుయాయులకే అయా సంఘాల్లో సిబ్బందిగా నియమిసుందన్నారు. దానిని అధిగమించేందుకు రాష్ట్రస్థాయిలో నియామక కమిటీని ఏర్పాటు చేసి అవసరం ఉన్న చోట మాత్రమే సిబ్బంది నియామకం పారదర్శకంగా నియమించబడుతుందన్నారు. సంఘాల అర్థిక బలోపేతానికి కృషి చేసేందుకు జవాబుదారి విధానంతో సిబ్బంది పనిచేసే విధంగా గతంలో జారీ చేసిన జిఓనెం: 151కు అనుబంధంగానే హెచ్‌అర్‌సి పాలసీని ప్రవేశపెట్టిందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గుండాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని వంగాల గ్రామంలో ఇటీవల చనిపోయిన వేముల రామస్వామి కుటుంబానికి స్థానిక ఎంపిటిసి కొర్న నరేష్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదకాలంలో నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి స్థానిక ఎంపిటిసి ముందుకు రావడం అర్హనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పలపల్లి సోమన్న, చిప్పలపల్లి శేఖర్, గాయం రాజగోపాల్‌రెడ్డి, సాగర్, యాదయ్య, బాల్‌నర్సయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్‌రెడ్డిని కలిసి క్రీడాపోటీలకు ఆహ్వానం



వలిగొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందని ఎఫ్ఎస్‌సిపి ఆద్వర్యంలో ఈ నెల 7,8,9 తేదిల్లో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభానికి రావాల్సిందిగా మంగళవారం ఎఫ్ఎస్‌సిపి సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పబ్బు ఉపెందర్ బోస్, పల్సం రమేష్ గౌడ్, మురారిశెట్టి కృష్ణమూర్తి, కుంభం వెంకటపాపిరెడ్డి, కాసుల వెంకన్న, యానాల సత్యనారాయణ, గంజి చండిప్రసాద్, పలస్సం బానుప్రకాష్, బత్తిని బాస్కర్, సత్యనారాయణ, ఐటిపాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అర్డీఓ

మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల పరిధిలోని నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను మంగళవారం మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య పరిశీలించారు. మున్సిపల్, రెవిన్యూ, అర్‌అండ్‌బి, విద్యుత్ అధికారులతో కలిసి వెళ్లిన అయన మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల సముదయానికి వెళ్లేందుకు అంతర్గత రోడ్లు లేకపోవడం, అప్రోచ్‌రోడ్ల కోసం భూముల సేకరణకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల వద్దకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు చేసిన తరావ్వత మౌళిక వసతులపై దృష్టి సారించాలని సూచించారు. మంచినీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ ఏర్పాటు తదితర వసతుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట తహాశీలార్ధర్ అనిల్‌కుమార్, కమిషనర్ రవీంద్రసాగర్, డిఈ గణేష్, సరపంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా



*సూర్యాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

గత ఎనిమిది సంవత్సరాలుగా నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా తుంగతుర్తి డివిజన్ కమిటీ అధ్వర్యంలో ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేస్తుండగా పోలీసులు మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించారు. సూర్యాపేటలో ఉదయమే మా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ను ఇంటి వద్దనే అరెస్టు చేశారు. అనేక మంది మా నాయకులను అడ్డుకొని మార్గమధ్యంలో ఆపారు అభివృద్ధి చేయమని అడిగితే అక్రమ అరెస్టులు ఏంటని , సీపీఐ(ఎం.ఎల్) ప్రజపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రశ్నించారు. కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిని పరుగులు తీయిస్తానని చెప్పి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగా తుంగతుర్తిలో అభివృద్ధి పడకేసిందని అన్నారు. ముఖ్యంగా అంతర్గత రోడ్లు సరిగా లేక రాత్రిపూట లేదా వాన పడితే కాలినడకన కూడా నడిచే పరిస్థితి లేదు అన్నారు. టూ వీలర్స్ పోలేని పరిస్థితిలో యాక్సిడెంట్లు అయి అనేకమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. తుంగతుర్తి తిరుమలగిరిలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని ఇంతవరకు నిర్మించలేదు అదేవిధంగా ఇంత పెద్ద నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ ప్రభుత్వ కాలేజీలు లేవు ఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా తయారైంది తిరుమలగిరి పట్టణంలోని మార్కెట్ వద్ద డ్రైనేజీ సరిగా తీయక చెడు వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 8 సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గంలో ప్రశ్నించనే ప్రతిపక్షాలు అధికార పార్టీ ఏకమై ఇసుక దందా ల్యాండ్ మాఫియా చేస్తూ సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితిని కల్పిస్తున్నాయి. సామాన్యుడు న్యాయం కోసం ఒక పోలీస్ స్టేషన్ పోతే అక్కడ కూడా అధికార పార్టీ నాయకులు పెత్తనం చలామణి చేస్తూ వాళ్ల చెప్పు చేతుల్లో నడిచే విధంగా తయారు చేసుకున్నారు . ఇలాంటి పరిస్థితుల్లో ప్రశ్నించే వాళ్లను అణిచివేస్తూ అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అక్రమ అరెస్టులకు ప్రజా పంథా పార్టీ భయపడదు ప్రజల పక్షాన ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిత్యం పోరా డుతూనే ఉంటుందని అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే గోదారి కిషోర్ కల్పించుకొని యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా పరి ష్కరించాలని పిలుపునిచ్చారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్, పిడి ఎస్‌యు రాష్ట్ర సహాయక కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, వ్యవసాయ కార్మిక రాష్ట్ర నాయకులు అంజన్న, ఎఫ్‌టుయు జిల్లా కన్వీనర్ రామోజీ, పిఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు చంద్రక్క, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింహాద్రి లీలక్క దుర్గన్న వెంకన్న ఉప్పన్న పివై జిల్లా నాయకులు పరుశురాం పార్టీ డివిజన్ నాయకులు లక్ష్మన్న ఈ శోభన సుగుణక్క తదితరులు పాల్గొన్నారు.

## బదిరుల పాఠశాలలో అన్నదానం

*సూర్యాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

జిల్లా టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ వై.ఎల్.ఎన్. గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాసర బాధ రోడ్డులో గల బదురుల పాఠశాలలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సతీమణి సునీత, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పుట్టినరోజు సందర్భంగా మూగ చెవిటి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్లజగదీశ్ రెడ్డి సూర్యాపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ప్రతి పురుషుని వెనక ఒక స్త్రి ఉంటుందని మంత్రి జగదీష్ రెడ్డికి ఎల్లప్పుడు చేదోడు వాదోడు గా మంత్రి సతీమణి సునీత సహకారం ఉండటంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని



తెలిపారు. నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శ్రీనివాస్, బైరు వెంకన్న గౌడ్ ఆయుబ్ ఖాన్, బొల్లెద్దు జానయ్య,దండు రేణుక, పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

## మల్లం సాగర్ మృతికి పలువురి నివాళులు

*మద్దిరాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుడు మల్లం సాగర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మంగళవారం సాగర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముదిరి కుటుంబ సభ్యులు పరామర్శించారు, అదేవిధంగా బిజెపి నాయకుడు జలగం అచ్చయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీగల వెంకన్న, కోడి శ్రీనివాస్ వేరువేరుగా సాగర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, మద్దెల బిక్షపతి, సర్పంచ్ గుండ్ల కొమరయ్య, మద్దెల నరసయ్య, మద్దెల రాములు,మద్దెల ఖాసీం బిజెపి నాయకులు బొమ్మర వెంకన్న, బింగి సోమయ్య, చామకూరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి పోటీలలో వంగపల్లి విద్యార్థుల ప్రతిభ

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి స్మారకార్థం మూటకొండూరులో మూడు రోజులపాటు నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరచగా మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభినందించారు. చెస్ విభాగంలో స్ఫూర్తి చంద్రగిరి మొదటి బహుమతి, దక్కించుకోగా క్యారమ్స్ పోటీలలో పి. భాను ,సిహెచ్. స్ఫూర్తి మొదటి బహుమతి దక్కించుకున్నారు. షాట్ పుట్ విభాగంలో కల్లా వినేష్ మొదటి బహుమతి గెలుచుకోగా వారిని ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన శిక్షణ అందించి ప్రథమ బహుమతులు రావడానికి ప్రత్యేక కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు డి. నాగలక్ష్మి ,ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆలేరులో పెన్షనర్ దినోత్సవం

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో మంగళవారం పెన్షనర్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు యూనిట్ పెన్షనర్లు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్ ఆనందం ఆలేరు యూనిట్ అధ్యక్షులు చింతకింది మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి పి రాములు, అసోసియేట్ అధ్యక్షులు బల్ల దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం నరసింహారెడ్డి ,ఎస్ టి ఓ కట్ట రామనర్సయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు .కాళోజి అవార్డు గ్రహీత హరగోపాల్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, జె. రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు ఇవ్వని విద్యార్థులను పరీక్ష రాయనివ్వని మాంటిస్సోరి స్కూల్

### డిఈఓకు ఫిర్యాదు చేసిన పేరెంట్స్

*రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజాపేటలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ కొనసాగిస్తూనే ఉంటూ మంగళవారం ఫీజులు చెల్లించని విద్యార్థులను పరీక్షలు రాయనివ్వలేదు. దీంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు .గతంలో చదివిన విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను ఎలాంటి రుసుము లేకుండా ఇస్తానని ఎంపీపీ, విద్యాశాఖ అధికారి, పేరెంట్స్ ముందు ఒప్పుకున్న యాజమాన్యం డబ్బులు ఇవ్వనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పలువురు తెలిపారు. 125 రూపాయలు ఎస్ఎస్సి పరీక్ష ఫీజు ఉండగా 1200 రూపాయలు వసూలు చేయడంపై అడగగా ఎన్నో ఖర్చులు ఉంటాయని అందుకే పది రెట్లు వసూలు చేశామని తెలిపారు. కనీస వసతులు లేకుండా, విద్యాబోధనపై శ్రద్ధ కనపరచకుండా, ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మరోసారి కోరారు.

## పొట్టిమర్రి వద్ద 133వ, రోజు దీక్ష

*రాజాపేట ,డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయలని కోరుతు 133వ రోజు మంగళవారం చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో బల్లకౌసల్య కలకుంట్లకొమురయ్య చల్లురుచిన్న పోచయ్య యస్.కె.హుసేన్ తుంగబలరాజు కటకం శ్రీనివాస్ ఎలాగందుల శ్రీనివాస్ చెన్న నర్సింగరావు కటీకాంతిరుపతి గంధమల్ల వెంకటేశం ఎలాగందుల శ్రీనివాస్ లెల్లపాటినర్సిరెడ్డి సీసా ఎదునూరి ప్రబాకర్ మరబోయిన సొమాయ్య బండరిరాజు కటకం నాగేష్ కటకం గణేష్ పాము సత్తయ్య సిస శ్రీపతిగౌడ్ యస్.కె.హుసేన్ వి.యకన్న ఆడెపుశ్రీశేలం బెల్లంరాహరి బొద్దుల వెంకటేశం బొద్దుల శ్రీకాంత్ రసమల్ల శ్రీశేలం మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## చల్లూరులో అయ్యప్ప స్వాముల ఇరుముడి ప్రధానం

*రాజపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో బత్తిని సత్యనారాయణ ఆధ్వర్యంలో శివాలయం లో ఇరుముడి ప్రధానం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరిగింది. మంగళవారం అయ్యప్ప మాల ధారణ గురుస్వామి చల్లూరులో మాల ధారణ భక్తులు బతినిసత్యనారాయణ (గురుస్వామి) , నంగునురి వెంకటేష్ (గురు స్వామీ ,)ననీగునురి మని (పేరు స్వామీ )ఇరుముడి ప్రధానం చేసుకొని ప్రత్యేక వాహనంతో బయలుదేరారు. ఉదయం శివాలయం లో ప్రత్యేక పూజలు చేసుకుని సంప్రదాయంగా అయ్యప్ప నామస్మరణ మధ్య ఇరుముడి కట్టుకొని శివాలయంలో దర్శనం చేసుకుని అనంతరం పాదయాత్ర తో గ్రామ0లోని ఆలయాలు పూజ చేసుకుని నారికేళ సమర్పణలు చేశారు. బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ప్రధానవీధులలో ప్రదర్శన నిర్వహించగా గ్రామస్తులు బంధువులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లంకోజ్ వెంకటేష్, ఇటికాల బిక్షపతి, గంగురాజీ రెడ్డి , బండపల్లి మధు, బొంత సుధాకర తదితరులు పాల్గొన్నారు.

## కైలాసపురంలో ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మార్గశిర మాసం ద్వాదశి విశాఖ నక్షత్రమ్ మంగళవారం యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం కైలాసపుర శ్రీ రేణుక బసవలింగేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు అర్చక స్వామి వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శబరి గిరీష సేవా సమితి సిద్దిపేట బోర్డు డైరెక్టర్ మనోహర్ గుప్తా 19వ అయ్యప్ప దీక్షాధారణ ధరించిన సందర్భంగా ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పుష్ప ఫల నారికేల ప్రసాద పంపిణీ జరిపారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండ పోచమ్మ దేవాలయం బోర్డు ధర్మకర్త గజ్వేల్ కు చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకుడు గోలి సంతోష్ గుప్తా సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త సేవా తత్పరుడు ఆర్యవైశ్య నాయకుడైనటువంటి గోలి సంతోష్ గుప్తాకు ఢిల్లీ సమీపంలోని కురుక్షేత్రలో రైతు నేస్తం అవార్డు రావడం ఒక రైతు పక్షపాతిగా ఎంతో సంతోషంగా ఉందని పలువురు సన్న చిన్న కారు రైతులకు లాభా పేక్ష లేకుండా విత్తనాలు అందించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు.

# బకాయిల పేరుతో అమాయక ప్రజల నుండి కరెంటు బిల్లుల అక్రమ వసూళ్లు

## డేటా వివరాలను ఇవ్వమని అడిగితే నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

*నూతనకల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందినపులుసు వెంకన్న, చీమల మల్లయ్య ఇద్దరి పేరు మీద ఉన్న కరెంటు సర్వీసులను గత 20 రోజుల నుండి నిలిపివేసారు. ఈ రెండు మీటర్ల మీద ఈరోజు వరకు ఒక్క రూపాయ కూడా బకాయి లేదు. ఇదే విషయాన్ని కరెంటు డిపార్ట్మెంట్ వాళ్ళని అడిగితే పులుసు లచ్చయ్య పేరు మీద 14000 బకాయి వుంది, దాన్ని మీరు చెల్లిస్తేనే మీకు కరెంటు ఇస్తాం, లేకపోతే బాయి దగ్గర కూడా తేసేస్తాం అని పలు మార్లు హెచ్చరించారు. ప్రతీ నెలా ఎంత బిల్లు వచ్చిందని డేటా అడిగితే ఇవ్వలేదు. ఏ.ఈ, సబ్ ఇంజనీర్కి కలిసి మా డేటా ఇవ్వమని 20రోజుల కింద అడిగినా సిస్టమ్ పని చేయట్లేదు, మీకు వాట్సప్లో పంపిస్తాం అన్నారు. వాట్సాప్ లో ఎల్లయ్య అనే వ్యక్తి డేటా పంపించారు. అది మాకు సంబంధం లేదు అని, మాకు సంబంధం ఉన్నట్లు తేలితే వెంటనే బిల్లు కడతామని, ప్రస్తుతం కరెంటు ఇవ్వమని బ్రతిలాడినా ఏ.ఈ, సబ్ ఇంజనీర్ ఇద్దరూ వినలేదు.1997 లో పులుసు లచ్చయ్య అనే వ్యక్తి చీమల మల్లయ్యకి ఇల్లు అమ్ముకొని పోయారు. లచ్చయ్య పేరు మీద ఒక మీటర్ ఉండేది. నేను వ్యక్తిగతంగా సేకరించిన డేటా ప్రకారం పులుసు లచ్చయ్య పేరు మీద మీటర్ 2008లో 13000 బిల్లు ఉంది. అప్పటికే ఆ మీటర్ నడవట్లేదు. కానీ బిల్లు పెరుగుతూనే ఉంది. అంతక ముందు సిస్టమ్లో డేటా అప్డేట్ కాలేదు. 2009 మార్చి వరకు నడవని మీటర్కే 15500 బిల్లు అయ్యింది. 2009 మార్చి నుండి చీమల మల్లయ్య పేరు మీద కొత్త మీటర్ ఇచ్చారు. పులుసు వెంకన్న కూడా అదే మీటర్కి బిల్లు చెల్లించేవారు. అప్పుడు కొత్తగా తీసుకున్న మీటర్ మీద ప్రతీ 2 నెలలకు 100రూ బిల్లు పడింది. ఎన్నో రోజుల నుండి వాడుకలో లేని పులుసు లచ్చయ్య మీటర్ మీద కొన్ని సంవత్సరాలుగా నెలకు 450 చొప్పున బిల్లు పడింది. లచ్చయ్య పేరు మీద అప్పటికే ఉన్న 15500 రూపాయలు మేము చెల్లించినట్లుగా డేటా ఉంది. కానీ వాడుకలో లేని లచ్చయ్య పేరు మీద ఉన్న మీటర్ ని బిల్లు రాకుండా నిలిపివేయలేదు. ఒకవేళ వాడుకలో లేని దానికి బిల్లు చొప్పున వేసినా నెలకు 30రూ. పడేదేమో. కానీ ప్రతీ 2 నెలలకు 450 చొప్పున వేశారు. డేటా ప్రకారం ఒక్క యూనిట్ కరెంటు కూడా కాలట్లేదు. మీటర్ రీడింగ్ కూడా తిరగట్లేదు...అసలు మీటర్ వాడుకలోనే లేనట్లుగా డేటాలో ఉంది. అయినప్పటికీ మేము చీమల మల్లయ్య పేరు మీద కొత్త మీటర్ తీసుకునే 2009 మార్చి నాటికి, పులుసు పచ్చయ్య పేరు మీద ఉన్న 15500 కట్టాము. వాళ్ళు పులుసు లచ్చయ్య మీటర్ మూసేయలేదు. 2011 మార్చి వరకు 23000 అయ్యింది. 2సంవత్సరాల్లో వాడని మీటర్కి 7500 పెరిగింది. మేము వాడుతున్న చీమల మల్లయ్య పేరు మీది మీటర్కి రెండు నెలలకి 100 రూ.అంటే రెండు సంవత్సరాల్లో దాదాపు 1200 మాత్రమే. 7500రూ. పులుసు లచ్చయ్య పేరు మీద ఇంకా ఉన్నట్లు చూపిస్తుంది. పులుసు వెంకన్న 2019లో మీటర్ తీసుకున్నాడు. దాన్ని కూడా కట్ చేశారు. బాయి దగ్గర కూడా కట్ చేస్తాం అని వెళ్లారు. బిల్లులు ఇవ్వకుండా సంబంధం లేని కారణాలు చెప్తున్నారు. బిల్లు కూడా 14000 వేలు ఉందని డేటా చూపకుండా అబద్ధం చెప్తున్నారు. చివరగా ఇక్కడ తప్పు ఎవరిది? తన పేరు మీద ఉన్న లచ్చయ్యదా(తను ఇల్లు అమ్ముకొని పోయాడు)... ఇల్లు కొన్న మల్లయ్య దా? లేక పొత్తుల కట్టేన వెంకన్న దా? తిరగని లచ్చయ్య మీటర్ మీద భరించలేని బిల్లు వేసి, ఆ బిల్లంతా చెల్లించినా కొత్త మీటర్ తీసుకున్నాక కూడా దాన్ని మూసేయని అధికారులదా? దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా ప్రశ్నార్థకంగా మారింది. దీనికి సమాధానం ఎవరు చెప్తారు ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయి.

# విద్యుత్ సంరక్షణలో మై హోంకు గోల్డ్ మెడల్



*మేళ్ళచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ ఆవరణలో మంగళవారం జరిగిన ఉద్యోగ, కార్మిక అభినందన సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు హైద్రాబాద్లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశ కార ్య క్రమంలో విద్యుత్ఆదా, విద్యుత్ సంరక్షణ విధానం నూటికి నూరు శాతం పాటించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిమె ంట్ పరిశ్రమల విభాగంలో మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్కు రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ అందజేశారు. విద్యుత్ శా ఖ మంత్రి గుంతకండ్ల జగదీష్రెడ్డి, పవర్ జనరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్రావు చేతుల మీదుగా మై హోం అధికారులు కృష్ణకుమార్, వేణుబాబు గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా పరిశ్రమలోని ఉద్యోగు లందరినీ, కార్మికులందరినీ అభినందించి హర్షం వ్యక్తం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తాం

*భువనగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని, మండలంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రైతుబంధును అమలు చేయాలని ఎంపిపి నరాల నిర్మలా వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతుబందు రాకపోవడం వల్ల చాలా నష్ట పోతున్నారని కొన్ని గ్రామాల్లో వెంచర్లలో భూములు ఉన్నవారికి రైతుబంధు వస్తుందని చర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ వెంకట్రెడ్డి స్పందిస్తూ అలాంటి వాటిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పంచాయతీల్లో ఎంపిటిసిలకు ప్రోటోకాల్ లేకుండా పోతుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేశం పేర్కొన్నారు. కాగా అన్ని గ్రామాల్లో కూడా ఎంపిటిసిలకు సరైన ప్రోటోకాల్ ఇవ్వడంలేదని పంచాయతీ కార్య దర్శులపై చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు గ్రామా లకు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో ఎవ్వరికీ తెల్వడంలేదని, ఇప్పటికైన అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగా లన్నారు. పగిడిపల్లి నుండి అనంతారం వరకు నూతనంగా వేసిన రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోయాలని ఎన్నిసార్లు చెప్పినా సంబందిత అధికారులు పట్టించుకోవంలేదని అన్నారు. కొత్త పెన్షన్ల పంపిణి చేసింది కానీ ఆగిపోయిన




పెన్షన్లను తిరిగి పెన్షన్ వచ్చేలా చూడాలన్నారు. పలు గ్రామాల సర్పంచ్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో 10 శాతం ల్యాండ్ను ఎవ్వరూ ఇవ్వడంలేదని సభా దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ట్యాక్సులు కూడా కట్టడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిలు కోరగా ఎంపిఓ అనురాధ స్పందిస్తూ వెంచర్లలో పరిశీలించి అక్రమాలు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎర్రంబెల్లి గ్రామ సర్పంచ్ యశోధ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ రోడ్డులో పోతున్న రైతుల భూముల వివరాలను గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మార్వో స్పందిస్తూ సర్వే ముగిసిన తర్వాత వివరాలను గ్రామ పంచాయతీలో ఉంచడం జరుగుతుందన్నారు. సిరివేణికుంటకు బియ్యం లోడ్ తీసుకురావాలని సర్పంచ్ పడాల అనిత వెంకటేశం కోరగా ఎమ్మార్వో స్పందిస్తూ బొల్లెపల్లి నుండి సిరివేణికుంటకు రేషన్బియ్యం వచ్చేవిధంగా చూస్తామన్నారు. ఆకుతోటబావి తండా సర్పంచ్ సక్రమ్మ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గౌస్నగర్ సర్పంచ్ యశోధ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన న మహిళా సంఘాల సభ్యులు ప్రతీనెల సంఘానికి సంబందించి సమావేశాలు నిర్వహించడంలేదని అధికారులు గ్రామానికి వచ్చి అవగాహన కల్పించి రుణాలు తీసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపిడిఓ జి.నరేందం రెడ్డి, తహశీల్దార్ కొప్పుల వెంకట్రెడ్డి, వైస్ ఎంపిపి సంజీవరెడ్డి, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేశం, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు రాంపల్లి కృష్ణ, బొక్క కొండల్రెడ్డి, గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, మట్ట పారిజాత, కంచి లలిత మల్లయ్య, ఉడుత శారధ, సర్పంచ్లు జక్క కవిత రాఘవేందర్రెడ్డి, నోముల పద్మ మహేందర్రెడ్డి, చిందం మల్లికార్జున్, కల్పన, మాకోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అభ్యర్థులకు న్యాయం

## చేయాలని డిఎస్పీకి వినతి

*దేవరకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పట్టణంలోని డిఎస్పి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొర్ర రామ్సింగ్నాయక్ మాట్లాడుతూ గతంలో ఎస్సై,కానిస్టేబుల్ నియామకాల్లో దేహ దారుఢ్య పరీక్షల్లో లాంగ్జంప్ 3.80మీటర్లు ఉండేదని ఇప్పుడు 400 మీటర్లకు పెంచారని,షాట్ పుట్ 5.60మీటర్లు ఉంటే దానిని 6.00 మీటర్లకు పెంచారని పాత పద్ధతిలోనే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఇలాంటి నియమకాలు ఎక్కడ లేవని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఈకఠిననియామకాల అమలవుతున్నాయన్నారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వీటిని నిర్వహించడం వల్ల వేలాది మంది నిరుద్యోగ యువత అర్హత కోల్పోయారని తెలిపారు. యధావిధిగా పాత పద్ధతిలోనే ఫిజికల్ టెస్టులు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అర్హత కోల్పోయిన పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల అభ్యర్థులతో కలిసి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు, వినతిపత్రం అందజేసినవారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉమేర్ఖాసిం,నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కొర్ర గౌతమి, ప్రధాన కార్యదర్శి సుజిత్ యాదవ్, అశోక్ గౌడ్, ముక్కురోజు రాజు, పెద్ది శెట్టి మహేందర్, మాంగ్యా నాయక్,దుబ్బ చరణ్, కేతావత్ సుభాష్, సాయి రాథోడ్, చేపూరి కార్తీక్, ఖదీర్,సేవా నాయక్ ఉన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ ప్రకటిస్తూ జీవో జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగ సంఘాలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం పాలాభిషేకం చేశారు. పీఏసీఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ ప్రకటించడం హర్షనీయమని ఈసందర్భంగా సీఎం కేసీఆర్కు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు గుంటుక వెంకట్రెడ్డి, జైరాంనాయక్, విజయభాస్కర్, మందడి నాగేందర్రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్రెడ్డి, గుండెబోయిన వెంకన్న, బొమ్మిశెట్టి అంజనేయులు, రావుల సత్యం, జానకిరాములు, శ్రీనివాస్, ఐతగోని వెంకటయ్య, గడ్డం వెంకట్రెడ్డి, సైదులు, నగిరి విజయ్, ధనావత్ శ్రీనునాయక్, గౌతమ్రెడ్డి, కోళ్ల సైదులు, విష్ణువర్ధన్, మధు, మాదవరెడ్డి, శంకర్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్, పొదిళ్ల శ్రీనివాస్, రావుల లింగయ్య, బుర్రి మొగులయ్య, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

